www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం

24 ఆగస్టు 2025

సంగారెడ్డి సంచిక : 1 సంపుటి : 3 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రియల్ మనీ గేమ్‌ల నిలిపివేత

ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం లభించినందున.. చట్టంగా మారింది. ఇందులో ఏ క్లాజులు ముందుగా అమల్లోకి తెస్తారనే విషయాలపై ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్ స్పష్టతనిచ్చారు. 'ప్రతిపాదిత నిబంధనలపై ఐటీ శాఖ పనిచేస్తోంది. ఇస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషియల్ గేమ్స్ ప్రోత్సాహం, నియంత్రణ విషయంలో ఒక వ్యవస్థను తీసుకొస్తారు. అదే సమయంలో ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్-2025లో పేర్కొన్న నియంత్రణ సంస్థను ఏర్పాటు చేస్తార'ని కృష్ణన్ వివరించారు.



## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు

- పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు
- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు
- స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ
- స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది.


## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం
- రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు
- బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక
- పార్టీ పరంగా 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం
- ఈ విధానంతోనే ఎన్నికల బరిలోకి దిగాలని అధికార పార్టీ యోచన



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ సభ్యుల సమావేశం ముగిసింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల - మిగతా3లో



## భారత్‌తో సమస్య ఉంటే..

### ట్రంప్‌కు జైశంకర్ స్పష్టం

- దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయి
- భారత్-అమెరికా మధ్యవాణిజ్య చర్చలు దఇంకా కొనసాగుతున్నాయి
- అయితే మన దేశానికంటూ కొన్ని ప్రయోజనాలున్నాయి
- మన రైతులు, చిన్నస్థాయి ఉత్పత్తిదారుల ప్రయోజాలను కాపాడేందుకే తమ ప్రాధాన్యత



## 2035 నాటికి భారత్‌కు సొంత అంతరిక్ష కేంద్రం

- అంతరిక్ష రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్నది
- ప్రధాని మోదీ అందించిన దిశ, దార్శనికతల ఆధారంగా చంద్రయాన్-4 మిషన్ మనకు సాకారమయ్యింది
- వీనస్ ఆర్బిటర్ మిషన్‌కు కూడా చేరువయ్యాం
- ఇస్రో చైర్మన్ వీ నారాయణన్

## యూరియా కొరత అధిగమించేందుకు సర్కార్ చర్యలు!

- రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయండి
- ఆర్ఎఫ్సీఎల్ సీఈఓ తెలంగాణ ఎన్ఎఫ్సీఎల్ సేల్స్ మేనేజర్‌లతో మంత్రి తుమ్మల సమావేశం



హైదరాబాద్

ఆర్ఎఫ్సీఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు తెలంగాణ ఎన్ఎఫ్సిఎ ల్ సేల్స్ మేనేజర్, రాజేశ్ లతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్ఎఫ్సీఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఆర్ఎఫ్సీఎల్ ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రిగారు తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు కోరారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా - మిగతా3లో

## విధానాల రూపకల్పనకు కులగణన తప్పనిసరి

- అమిత్ షా వ్యాఖ్యలకు జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి కౌంటర్
- సల్వా జుడుం తీర్పుపై అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- అది తన వ్యక్తిగత తీర్పు కాదని, సుప్రీంకోర్టు ఇచ్చినదని స్పష్టీకరణ
- దేశంలో రాజ్యాంగం సవాళ్లను, ప్రజాస్వామ్యం ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని ఆందోళన
- ప్రస్తుత ఉపరాష్ట్రపతి ఎన్నికను రెండు భావజాలాల మధ్య పోరుగా వర్ణన





## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

- మధురై సభను విజయవంతం చేసిన మద్దతుదారులకు విజయ్ కృతజ్ఞతలు
- విమర్శల్లోని మంచిని మాత్రమే స్వీకరించి ముందుకు సాగుతామని వెల్లడి
- విభజన శక్తులకు, కపట రాజకీయాలకు తమ పార్టీ వ్యతిరేకమని స్పష్టీకరణ
- 1967, 1977 నాటి చారిత్రక తీర్పు 2026లో పునరావృతమవుతుందని ధీమా
- పని మాత్రమే రాజకీయాల మాతృభాష అని కీలక వ్యాఖ్య



## పార్లమెంటులో వీఐపీల భద్రతకు సవాల్‌గా మారిన 'నెంబర్.1 చెట్టు'

- కొత్త పార్లమెంట్ వద్ద భద్రతకు అడ్డంకిగా మారిన ఓ చెట్టు
- వీవీఐపీలు వెళ్లే మార్గంలో ఉండటంతో సమస్యగా గుర్తింపు
- 'నంబర్ 1 చెట్టు'గా సిబ్బంది పిలుచుకునే ఈ వృక్షం
- చెట్టును తరలించాలని నిర్ణయించిన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ)

## తెలుగు సెంటిమెంట్ పండుతుందా?

- రైతులను ఆదుకునే పక్షానికే తాము ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతి ఇస్తామని బీఆర్ఎస్
- ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





## భారత్‌కు అమెరికా కొత్త రాయబారి

- గతంలో ఎలాన్ మస్క్ 'పాము' అని పిలిచింది ఇతడినే!
- భారత్‌కు అమెరికా కొత్త రాయబారిగా సెర్జియో గోర్ నామినేట్
- గోర్ సెక్యూరిటీ క్లియరెన్స్‌పై అనుమానాలతో రాజుకున్న వివాదం
- మస్క్, ట్రంప్ మధ్య దూరం పెంచడంలో గోర్ పాత్ర ఉందన్న ఆరోపణలు
- ట్రంప్ ప్రభుత్వంలో కీలక నియామకాల అధికారిగా పనిచేసిన గోర్
- మస్క్‌ను కీలక సమావేశాలకు దూరం పెట్టారంటూ మీడియా కథనాలు

# సింగరేణి యాజమాన్యం పక్షపాత ధోరణి మానుకోవాలి - సంస్థ పరిపాలనను మెరుగుపరచాలి

- యాదగిరి సత్తయ్య అధ్యక్షులు డిమాండ్



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** శనివారం ఉదయం 7 గంటలకు ఓసిపి త్రీ కృషి భవన్,ఉదయం 9 గంటలకు ఓసిపి త్రీ ,బేస్ వర్క్ షాప్, రామగుండం ఏరియా.2 సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ద్వారా సమావేశం అతిథులుగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు,యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమలో రాజకీయ జోక్యం విచ్చలవిడిగా పెరుగుతూ పరిపాలన విభాగం అస్తవ్యస్తంగా సంస్థ పురోగతికి,కార్మిక హక్కులకు కాపాడునకు అడ్డంకిగా మారుతున్నాయని, రాజకీయ జోక్యంతో వేలంపాట ద్వారా రావలసిన నూతన బొగ్గు గనుల సాధనలో సంస్థ ముందడుగు వేయలేక పోయిందని ఇప్పటికైనా నూతన బొగ్గు గనుల సాధనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసినారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం,రాజకీయ పరిణామాలతో రాజకీయ జోక్యంతో కార్మికుల సంక్షేమం మౌలిక సదుపాయాలు రూపకల్పన చేయలేకపోయారని, కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపినారు. దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమల,సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కొరకు దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు ప్రజా ఉద్యమాలు చేస్తూ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ సింగరేణి పరిశ్రమ సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు పరిశ్రమల ప్రగతి నూతన బొగ్గు బావుల ఏర్పాటు, కార్మికుల సంక్షేమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సింగరేణి పరిశ్రమలలో కోల్ ఇండియా మాదిరిగా సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారముగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో అమలు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేసినారు. మైన్స్ మినరల్స్ డెవలప్ మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ 2015 ప్రకారము వేలంపాట ద్వారా నూతన బొగ్గు గనులను సాధించుటకు రాష్ట్ర ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. కోల్ ఇండియా మాదిరిగా అల వెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని డిమాండ్ చేసినారు తద్వారా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు ఆదాయ పన్ను నుండి కొంతమేరకు మినహాయింపు లభిస్తుందని తెలిపినారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.42,739 కోట్లు వెంటనే సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపినారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు. గట్టు శ్రీనివాస్ ఏరియా కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న పొన్నమనేని వేణుగోపాలరావు ఉప ప్రధాన కార్యదర్శి, మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి, వడ్డపల్లి కుమారస్వామి ఏరియా ఉపాధ్యక్షులు, ప్రమోద్ కాసల్, నాగ శ్రీనివాస్, నూతి శ్రీమన్నారాయణ, మడికొండ శ్రీనివాస్, చల్ల మల్లారెడ్డి, పరికిపండ్ల మొగిలి, తుంగ జనార్ధన్, ఘూదం సత్తయ్య, భూక్య లింగం నాయక్ ముత్యాల బాలయ్య వర్కింగ్ ప్రెసిడెంట్, పెన్షనర్స్ యూనియన్ తదితరులు పాల్గొన్నారు వడ్డేపల్లి కుమారస్వామి ఏరియా ఉపాధ్యక్షులు గట్టు శ్రీనివాస్ ఏరియా కార్యదర్శి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి.ఎం.ఎస్ రామగుండం ఏరియా ఆర్. జీ. టూ

# హే రామ్ శిధిలామైపోతున్న గాంధీ...

చిల్కమర్రి వాసులకు.. చింత లేదాయే.

చిల్కమర్రి గ్రామంలో గాంధీ విగ్రహం దుస్థితి ఇది.

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** ఒకప్పుడు ఈ విగ్రహం ప్రేమకు, శాంతికి ప్రతీక... ప్రతి గుండెలోనూ వెలుగునిచ్చిన స్ఫూర్తి....కాలం గడిచే కొద్దీ ఆయన సూత్రాలను మరచిపోతున్న ఈ తరంలాగే శిథిలమై పోతోంది ఆయన ప్రతిమ.?విరిగిపోయిన చెయ్యి, కనిపించని కర్ర, భగ్నమైన ఆయన ఆశయంలా చిన్న చిన్న ముక్కలుగా విడిపోతోంది. ?ఈరోజు శిథిలమైంది కేవలం రాయి కాదు... అది మన స్ఫూర్తి, అది మన కర్తవ్యం.. మనకు మనమే చేసుకున్న హాని ఇది. ఒక్కసారి పూర్తి వివరాల్లోకి వెళితే... రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో చిలకమర్రి గ్రామంలో హనుమాన్ దేవాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహం పూర్తిగా శిదిలామవుతూ విగ్రహం కుడి చేతి పూర్తిగా విరిగిపోయింది.. ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు చేతి కర్ర లేని గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించిన సందర్భాలు చాలానే ఉన్నాయి అంటే అతిశయోక్తి లేదు. కనీసం గాంధీ విగ్రహం చేతిలో ఉండాల్సిన కర్రను సైతం ఉంచాలనే ఆలోచన ఇక్కడి నాయకులకు, అధికారులకు రాకపోవడం నిజంగా విడ్డురమే. దీనికి తోడు ఇటీవల విగ్రహానికి కుడిచేయి విరిగి ఉన్నప్పటికీ దాన్ని ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ప్రజాప్రతినిధులు పోటీలు పడుతుంటారు. అదే విధంగా జయంతి, వర్ధంతులను ఘనంగా ఏర్పాటు చేయడంలో చూపిన చొరవ కనీసం విగ్రహాలకు ఉండాల్సిన ఆహార్యం చేతి, చేతిలోని కర్ర లేనప్పుడు సిద్ధాంతాలు వల్లించే ప్రజాప్రతినిధులైన వారెవరూ పట్టించుకోవడం లేదు.. బాధ్యతాయుతమైన అధికారులైన కనీసం గాంధీ విగ్రహం కోల్పోయిన ఆహార్యం తిరిగి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. చూడాలి మరి రాబోయే అక్టోబర్ లో గాంధీ జయంతి నాటికి చిల్కమర్రి గ్రామంలో శిథిలమైన గాంధీ విగ్రహం స్థానంలో నూతన విగ్రహం ఏర్పాటు చేసి చిల్కమర్రి గ్రామస్థులకు కొత్త గాంధీని ఎవరు పరిచయం చేస్తారో... వేచి చూడాల్సిందే మరి.



# శ్రీ కట్ట పోచమ్మ,కట్ట మైసమ్మ దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

అమావాస్య రోజు అన్నదానం పవిత్రమైనది రవిశర్మ బక్కని శ్రీనివాస్..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణంలో భగత్ సింగ్ కాలనీలో శ్రీ కట్ట పోచమ్మ కట్ట మైసమ్మ దేవాలయంలో ఉన్న ప్రసాద వితరణ కార్యక్రమం దాతలు రవి శర్మ బక్కని శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఈ అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో పవిత్రమైంది,అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్ని అన్నారు. ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్, గౌరవ అధ్యక్షులు నల్లమోని బిక్షపతి,గౌరవ ఉపాధ్యక్షులు జిటి సంతోష్, ఉపాధ్యక్షులు రోమియో రమేష్, ప్రధాన కార్యదర్శి జంగరాజ్, ప్రచార కార్యదర్శి మంచిర్యాల సురేష్, మాజీ కౌన్సిలర్ కొంకల్ల చెన్నయ్య, అగ్గునూరు బసవప్ప,మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీనివాస్, భరత్,శ్రీను, అశోక్, మహేష్,బూర్గుల రమేష్,వీరేష్, కృష్ణ, తరుణ్ దినేష్, రమేష్, రవి, శంకర్, అరవింద్, సల్ల మహేష్,అశోక్, వీరేష్,వెంకటేష్, అజయ్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



# జనగామ (చౌడారం)లో పోక్సో చట్టం గురించి అవగాహన

**సామాన్యుడి అస్త్రం జనగామ:** కేజీబీవీ జనగామ (చౌడారం)లో విద్యార్థినులకు జిల్లా న్యాయసేవా అధికార సంస్థ పోక్సో చట్టం,బాల్య వివాహాలై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ మాట్లాడుతూ లైంగిక దాడి అసభ్య పదజాలం వాడటం, అనుసరించటం లాంటివి జరిగినప్పుడు పోక్సో చట్టం ద్వారా ఎదుర్కోవాలని వివరించారు అలాగే బాల్యవివాహ నివారణ చట్టం గురించి కూడా అవగాహన కల్పించారు పారా లీగల్ వాలెంటీర్స్ శేఖర్, జితేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దూపం రాణి ఉపాధ్యాయినులు కొట్టె శ్రీలత జి.స్వప్న జి.సుచిత, కె భాగ్యలక్ష్మి, యస్ భాగ్యలక్ష్మి, రజిని ఎం.శ్రీలత మిగతా ఉపాధ్యాయినుల బృందం 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థినులు పాల్గొన్నారు.




## ర్యాలీ చేస్తూ అవగాహన కల్పిస్తున్న ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది




**సామాన్యుడి అస్త్రం గుంటూరు :** జూలకల్లు గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు,ఉపాధ్యాయులచే శుక్రవారం హెచ్ఐవి మరియు మాదక ద్రవ్యాలపై సైకిల్ ర్యాలీ, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, దిశ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ (ఐ.ఇ.సి) క్యాంపెయిన్‌లో భాగంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో మొదటి వారం థీమ్ "ట్రాన్స్మిషన్ నివారణ వ్యూహాలు" గా తీసుకుని, ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించారు.ఈ సందర్భంగా జోనల్ సూపర్వైజర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఉమ్మడి గుంటూరు జిల్లాలో 100 గ్రామాల్లో పనిచేస్తోందని,పల్నాడు జిల్లాలో 60 గ్రామాల్లో 8 వారాలపాటు హెచ్ఐవి, క్షయవ్యాధి, సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు, ఐ.ఇ.సి మెటీరియల్స

## ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయ నిధి




**సామాన్యుడి అస్త్రం ప్రకాశం :** ప్రకాశం జిల్లా,యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 46 మందికి రూ. 26,05,927/- లక్షల చెక్కులను పంపిణి చేశారు. ముగ్గురికి మరో ఇద్దరికి ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు అందజేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయ నిధి అని, ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయాన్ని మరువకూడదని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో నిరాహార దీక్ష

పాల్గొన్న కమలాపూర్ మండల యువజ కాంగ్రెస్ నాయకులు

ఓటు దొంగను ఆపండి యువజన కాంగ్రెస్‌లి




**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** ఈరోజు కరీంనగర్ లో యువజన కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనం గురించి రాహుల్ గాంధీ కి మద్దతుగా జరిగిన నిరాహార దీక్షలో పాల్గొన్న కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, మాట్ల రాజేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు

## బై ఎలక్షన్లు రావడం ఖాయం

తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం జనగామ బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్



**సామాన్యుడి అస్త్రంజనగామ :** పార్టీ పిరాయించిన 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సుప్రీమ్ కోర్ట్ ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేయడం జరిగింది. న్యాయస్థానాలపై మాకు పూర్తి నమ్మకం ఉంది. తప్పకుండా పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో బై ఎలక్షన్లు రావడం ఖాయం రాబోయే బై ఎలక్షన్లలో ఆయా నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని శనివారం ఓ ప్రకటనలో జనగామ బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్ పేర్కొన్నారు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎంఎల్సీ లుగా నియమించిన కోదండరామ్ రెడ్డి అమీర్ అలీ ఖాన్‌ల పదవులను సుప్రీమ్ కోర్టు రద్దు చేసిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది. అదే విధంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దవడం కూడా ఖాయమని మేము విశ్వసిస్తున్నాము. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు విషయంలోనూ, సంక్షేమ పథకాల అమలులోనూ పూర్తిగా విఫలమైంది. ప్రజల ఆదరాభిమా నాలు పొందడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వెనుకబడి ఉంది. కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా, నాయకత్వం, అనుభవం కలిగిన నాయకుడు ఒక్క మన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని మేము గట్టిగా నమ్ముతున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ బి ఆర్ ఎస్ లు దొందూ దొందే..

**ఆరెండు పార్టీలు అవిభక్త కవలలు..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**



**సామాన్యుడి అస్త్రం ధర్మపురి :** ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ బిజెపి బి ఆర్ ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర కాంగ్రెస్ నేతలు నేతలు చేస్తున్న వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో కేంద్రంలో అధికారాన్ని పంచుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. 2009లో బీజేపీని ఓడించడానికి మహాకూటమి పేరుతో కాంగ్రెస్,తెలుగుదేశం,బి ఆర్ ఎస్,కమ్యూనిస్టులు పొత్తుపెట్టున్న కాంగ్రెస్ పార్టీకి బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. గతంలో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఒక గిరిజన ఆడబిడ్డకు మద్దతునిస్తే కాంగ్రెస్ పార్టీ బి ఆర్ ఎస్ పార్టీలు కలిసి యశ్వంత్ సిన్హాను పోటీలో దింపి మద్దతు తెలిపి ఒక్కతాను ముక్కలు అని నిరూపించుకున్నాయని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెబిడ్డిని ఓటుకు నోటు కేసులో కాపాడితే కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ను ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపడానికి ప్రయత్నం చేస్తోందని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అమ్ముడు పోయారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు సంతల్లో పశువుల్లాగా అమ్ముడుపోతున్నారని అలాంటప్పుడు బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలు రెండు ఎలా ఒక్కటి అవుతాయని అన్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ రెండు పార్టీలు ఒకే భావ సారూప్యత కలిగిన పార్టీలని అవిభక్త కవలలు అని వాటి మధ్య విడదీయరాని సంబంధం ఉందని ఎద్దేవాచేశారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు బిజెపి నిలువెత్తు నిదర్శనమని అందుకు గతంలో ఈటెల రాజేందర్, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిల వారి వారి పార్టీలకు రాజీనామా చేశాకే బిజెపిలో చేర్చుకున్న విషయం కాంగ్రెస్ నాయకులు గుర్తెగాలి అన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి మాజీ అధ్యక్షుడు గంగుల కొమురెల్లి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షులు వరద రాము బిజెవైఎం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బన్నపేటలో లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు

**సామాన్యుడి అస్త్రంజనగామ :** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శనివారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిల తో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల బచ్చన్నపేట మెయిన్ రోడ్, మరియు పురావిధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షం లో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మించడం జరిగింది.. శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు.. లేదంటే అజ్ఞాని గా ఉండి అమావాస్య చీకటి పోతాడు అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం అందుకే శ్రీ కృష్ణుడు పౌర్ణమి అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమి నే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగింది జ్ఞాన, అజ్ఞానం లకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని శ్రద్ధ తో జ్ఞానం నేర్చుకోవాలి ఈ కార్యక్రమంలో జనగామ,చేర్యాల, భువనగిరి, కమిటీల అధ్యక్షులు సభ్యులు దేవేందర్, శ్రీనాథ్, ఉపేందర్ , లింగస్వామి, యాదగిరి,శంకర్, ఎదునూరి రాజు,పాండు, లావణ్య,కవిత,నాగ లక్ష్మి, లత, సావిత్రి, రామ, శ్రీవాత్సవ్, శ్రీవిద్య, పాండు, బచ్చన్నపేట గ్రామ ప్రజలు, వాణి స్కల్, రామకృష్ణ స్కల్, తుమ్మబలా



స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# భారతదేశాన్ని అంతరిక్ష శక్తిగా ముందుకు తీసుకెళ్లాలి

**భవిష్యత్తు శాస్త్రవేత్తలు విద్యార్థులే**

**నేషనల్ స్పేస్ డే ర్యాలీలో పాల్గొని ప్రసంగించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**




**సామాన్యుడి అస్త్రం పలనాడు :** భారతదేశం తన రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని (నేషనల్ స్పేస్ డే 2025) ఆగస్టు 23, 2025న ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని శంకర భారతీపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు శనివారం ఉదయం ఒక ఉత్సాహవంతమైన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శంకర భారతీపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఉదయం పాఠశాల ప్రాంగణం నుండి ర్యాలీని ప్రారంభించారు. నరసరావుపేట పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వందలాది విద్యార్థులు పాల్గొన్నారు. వారు చంద్రయాన్-3 విజయం, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఘనతలను కొనియాడే ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. పురాతన జ్ఞానం నుండి అనంత సాధ్యతల వరకు" అనే ఈ సంవత్సర జాతీయ అంతరిక్ష దినోత్సవ థీమ్‌ను హైలైట్ చేస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం నరసరావుపేటలోని ఒక స్థానిక సభా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో భారతదేశ అంతరిక్ష రంగంలో విజయాలను, ముఖ్యంగా చంద్రయాన్-3 మిషన్‌ను కొనియాడారు. "ఆగస్టు 23, 2023న చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ సాధించడం ద్వారా భారతదేశం చరిత్ర సృష్టించింది. ఈ విజయం మన శాస్త్రవేత్తల కృషి, దేశ సంకల్పానికి నిదర్శనం," అని ఆయన అన్నారు. "ఈ రోజు మనం జరుపుకుంటున్న జాతీయ అంతరిక్ష దినోత్సవం కేవలం చంద్రయాన్-3 విజయాన్ని గుర్తు చేసుకోవడమే కాదు, మన యువతను అంతరిక్ష పరిశోధన, శాస్త్రీయ ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడం కూడా అని అన్నారు. . ఆర్యభట్ట నుండి గగన్‌యాన్ వరకు మన దేశం సాధించిన పురోగతి అసాధారణమైనది. యువ విద్యార్థులు, ఈ జర్నీలో భాగమై, భవిష్యత్తులో భారతదేశాన్ని అంతరిక్ష శక్తిగా మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలి," అని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఆయన ఇస్రో యొక్క గగన్‌యాన్ మిషన్ గురించి కూడా ప్రస్తావించారు, ఇది భారతదేశం త్వరలో మానవ సహిత అంతరిక్ష యాత్రను సాధించబోతున్న తొలి మిషన్ అని గుర్తు చేశారు. "గగన్‌యాన్ మిషన్ మన దేశాన్ని అంతరిక్షంలో మానవ ఉనికిని స్థాపించే దిశగా ఒక మైలురాయి. ఇది మీ లాంటి యువ మనస్సులకు ప్రేరణ కావాలి," అని ఆయన అన్నారు. ఈ ర్యాలీ మరియు కార్యక్రమం విద్యార్థులలో శాస్త్రీయ ఆసక్తిని, జాతీయ గర్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. జాతీయ అంతరిక్ష దినోత్సవం 2025 థీమ్‌ను ప్రతిబింబిస్తూ, ఈ కార్యక్రమం భారతదేశం యొక్క పురాతన శాస్త్రీయ జ్ఞానం నుండి ఆధునిక అంతరిక్ష ఆవిష్కరణల వరకు ప్రయాణాన్ని ఉత్సవపరిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన ప్రసంగంలో విద్యార్థులను శాస్త్రం, సాంకేతికత, ఇంజనీరింగ్, గణితం రంగాలలో వృత్తిని ఎంచుకోవాలని ప్రోత్సహించారు. "మీరు ఈ రోజు చూస్తున్న అంతరిక్ష కలలు రేపటి వాస్తవాలు. మీరే భవిష్యత్ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలు," అని ఆయన అన్నారు.

# కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు నిర్మాణ భూమిపూజ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు**

**రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం**

**5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు అవకాశం**



సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కొందూరు మండలంలో అవకాశం లభించింది. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే శంకర్ నేతృత్వంలో గతంలో ఇక్కడ శంకుస్థాపన చేశారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా నిర్మాణం కోసం తొలి భూమి పూజ కార్యక్రమాలను చేపట్టారు. వేద మంత్రాల సాక్షిగా పూజలు నిర్వహించారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఇప్పటికే మొదటి విడత కింద రాష్ట్రంలో 19 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ప్రభుత్వం ప్రారంభించగా, రెండో విడత కింద రాష్ట్ర వ్యాప్తంగా 26 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ స్కూల్ మంజూరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుంది. సుమారు రూ.200 కోట్ల నిధులతో త్వరలోనే స్కూల్ నిర్మాణ పనులు చేపట్టబోతున్నారు. 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారు..

## మహిళా అభ్యున్నతే ధ్యేయం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మైనార్టీ వర్గాలకు కుట్టు మిషన్ల పంపిణి**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** మహిళల అభ్యున్నతికి సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ క్రిస్టియన్ అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన అల్పసంఖ్యాక క్రిస్టియన్ మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఆర్థికంగా వెసులుబాటు కనిపించే విధంగా అన్ని కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, అదేవిధంగా ఆర్టీసీ బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళలకు ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ తదితర వెసులుబాటులను ప్రభుత్వం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళలకు అందజేస్తుందని పేర్కొన్నారు..

## అయ్యో పాపం... చిన్నారుడి పై వీధి కుక్కల క్రూరత్వం..

**వీధి కుక్కల దాడిలో చిన్నారుడి కి తీవ్ర గాయాలు..**

**నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** ఆడుకుంటున్న చిన్నారుడి పై మొఖంపై విచక్షణ రహితంగా వీధి కుక్కలు దాడి చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం..గ్రామానికి చెందిన వడ్ల దినేష్ కుమారుడి వశిష్ట (6) రాత్రి సుమారు ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో కుమారుడు వశిష్ట ఇంటి ముందరలో ఉన్న సమయం లో ఇంతలో కొన్ని వీధి కుక్కలు అటుగా రావడంతో ఇంట్లో కిచోరబడి వీధి కుక్క వశిష్టను మొఖంపై విచక్షణ రహితంగా దాడి చేయడంతో ఆ బాబు కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు అక్కడికి రావడంతో వదిలి కుక్కలు పారిపోయాయి. హుటాహుటి నా కుటుంబ సభ్యులు బాబును చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. విధి కుక్కల దాడులు ఇదివరకే గ్రామంలో పలుసార్లు జరిగాయి.. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి కి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు




**సామాన్యుడి అస్త్రం జనగామ :** సిపిఐ సీనియర్ నాయకులు జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి10 గంటలకు మరణించారు. శనివారం మధ్యాహ్నం సిపిఐ పార్టీ నాయకులు ఘనపూర్ బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష పోరాటాలకు తీరని లోటు అని అన్నారు. ఆయన ఏ ఐ ఎస్ ఎఫ్, విద్యార్థి సంఘానికి జాతీయ కార్యదర్శిగా ఉన్నారని అదేవిధంగా ఏ ఐ వై ఎఫ్ కు జాతీయ అధ్యక్షుడి గా పని చేసారని గుర్తుచేశారు. సిపిఐ పార్టీకి జాతీయ కార్యదర్శిగా 2 పర్యాయాలు సేవాలందించారని గుర్తు చేసుకున్నారు. తన జీవితం మొత్తం కార్మిక కర్షక వర్గ పోరాటాలకే అంకితం చేసారని అన్నారు ఈ కార్యక్రమం లో ఎం డి రహ్మతుల్లా, ఎం డి యునస్, తోట రమేష్, జీడీ ఆశీర్వాదం, బి.యాదగిరి, కొలిపాక రంజిత్, తిరుమల దాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత సమాజం కోసం విద్యుత్ అవగాహన సదస్సు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** నర్మెట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాల్గవ శనివారం నో బ్యాగ్ డే" సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక విద్యుత్ అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం వేణు అధ్యక్షత వహించారు విద్యుత్ శాఖ తరఫున టీజీ ఎన్ పీడిసిఎల్ నర్మెట్ట శాఖ పాము సుధాకర్ అసిస్టెంట్ ఇంజనీర్, రాజు, సబ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భూక్య బాలునాయక్, లైన్ ఇన్స్పెక్టర్, విద్యార్థులను స్థానిక విద్యుత్ ఉపకేంద్రం సందర్శన చేయించి, విద్యుత్ తయారీ నుండి వినియోగం వరకు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వివరించారు. విద్యుత్ వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, ముఖ్యంగా పండుగ సీజన్‌లో వినాయక మండపాలు, నవరాత్రి ఉత్సవాల సమయంలో పాటించాల్సిన భద్రతా సూచనలను సరళంగా ఆసక్తికరంగా వివరించారు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సరైన ఉదాహరణలతో సమాధానాలు ఇస్తూ వారిలో సురక్షిత విద్యుత్ వాడకం పై చైతన్యం పెంచారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ తరుపున జన్ను స్వామి లైన్ ఇన్సిపెక్టర్. కిష్టయ్య (లైన్ మెన్) డి సురేష్ (అసిస్టెంట్ లైన్మెన్), శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు పాఠశాల ఉపాధ్యాయులు రాజ్య లక్ష్మి ఆంజనేయులు, వేణుమాధవ్, శ్రీదేవి, సంధ్యా రాణి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో శ్రద్ధ, ఆసక్తి, ఉత్సాహాన్ని రేకెత్తించింది బాలు లైన్ ఇన్సిపెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులలో సమాజ పట్ల బాధ్యత, ప్రమాద నివారణ చైతన్యం, సురక్షిత జీవనశైలి వైపు దారి చూపుతాయి అలాగే అత్యవసర సమయం లో 1912 టోల్ ఫ్రి నెంబర్ కోసం సమాచారం ఇవ్వాలి అని తెలిపారు. అలాగే వినాయక మండపాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ భద్రతా సూచనలను వివరించే అవకాశం లభించింది అని అన్నారు. వినాయక చవితి సందర్భంగా తాత్కాలిక మండపాలలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉండే కారణంగా భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# సెయింట్ మేరీస్ పాఠశాలలో లీడర్స్ కార్యక్రమం




**సామాన్యుడి అస్త్రం జనగామ :** స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలోని విద్యార్థుల యొక్క నాయకత్వ లక్షణాలను వెలికి తీసే పనిలో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులకు ఎన్నికలను నిర్వహించి వారిలో గెలిచిన వారికి ఈరోజు పాఠశాలలో బాధ్యతలను అప్పగించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఎస్ఐ రాజేష్ పాల్గొని వారికి బ్యాడ్జెస్ ఇచ్చి వారిని అభినందించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థుల పై చాలా ఉంది అని విద్యార్థులు అన్ని విషయాలలో అప్రమత్తులుగా ఉండాలని సమాజానికి ఎనలేని కృషి చేయాలని ప్రసంగించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ బసాని శ్రీధర్ రెడ్డి పసంగిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు అని పాఠశాల దశలోనే వారికి అన్ని విధాల విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు దీనిలో పి.ఇ.టి శ్రీధర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నీలం పద్మ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన తోపుడుబండ్ల చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం



**సామాన్యుడి అస్త్రంజనగామ :** జనగామ పట్టణంలోని కురుమవాడకు చెందిన చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నాయకురాలు భర్త నీలం మల్లేశం అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై మరణించిన మల్లేశం కుటుంబానికి తోపుడుబండ్ల చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నాయకులు తోట చిరువ్యాపారుల సహకారంతో 50 కిలోల బియ్యం అలాగే 3500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా తోపుడుబండ్ల చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ జనగామ పట్టణంలో నీలం పద్మ కూరగాయలు అమ్ముకొని కుటుంబాన్ని పోషిస్తున్న నేపథ్యంలో ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు అందులో రెండవ కూతురు మెదడు సంబంధిత వ్యాధితో గత నాలుగు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతూ మెరుగైన వైద్యం కోసం అనేక ఆసుపత్రులను తెంపుతూ లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన ఆమె ఆరోగ్య పరిస్థితి నేటికీ మెరుగు పడలేదు అన్నారు. ఈ నేపథ్యంలో నీలం పద్మ భర్త అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై మరణించడం మరింత ఆర్థిక భారానికి నెట్టి వేయబడింది అన్నారు. కావున ముగ్గురు ఆడపిల్లలు ఎదిగిన వారే కావడంతో వారి పోషణ ఇబ్బందిగా మారడం వల్ల ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డబల్ బెడ్ రూమ్ ఇల్లు అలాగే మెదడు సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతున్న రెండవ కూతురుకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా తోపుడుబండ్ల చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు బూడిద గోపి జోగు ప్రకాష్ ఉపాధ్యక్షులు బండారి శంకర్ లు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్, రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం:

## ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

**సామాన్యుడు అస్త్రం రాజన్న సిరిసిల్ల :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఫీజు దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ ఫీజు దీక్ష ను ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8158 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉన్నత చదువుల కోసం వెళ్లాలంటే ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు డబ్బులు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపేసే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని




విమర్శించారు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంలో విఫలమైందని అన్నారు అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. వెంటనే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ ప్రకటించుకొని విద్యార్థులందరినీ కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఫీజు దీక్షలో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఫీజు దీక్షకు మద్దతుగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లారెడ్డి రమణ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ సంజన జిల్లా కమిటీ సభ్యులు శివ, భరత్, జశ్వంత్, నాయకులు తిరుపతి, మహేష్, నవీన్, శివ చరణ్, అజయ్, దినకర్, ప్రసంగి, జలంధర్, అఖిల, అక్షయ, ప్రనుష తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్లలో పరామర్శించినమంజుల మదన్లాల్



**సామాన్యుడు అస్త్రం వైరా :** వైరా నియోజకవర్గ కొణిజర్ల మండలం లో పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ నాయకురాలు పరామర్శించిన మంజుల మదన్ లాల్ కొత్త కాచారం గ్రామంలో ఇటీవల ఆనారోగ్య సమస్యలతో మృతి చెందిన కొమ్మిగిరి కవిత మరణించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వైరా నియోజవర్గ బీ ఆర్ యస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ మదన్ లాల్ మంజుల మరియ కొణిజర్ల మండల నాయకులు కిలారి కిరణ్ గారు వారి చిత్రపటాన్ని నమస్కరించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పటేల్ గారు, రావూరి వేణు గారు,నాగేశ్వరావు గారు ,శ్రీను గారు, నర్సింహా రావు గారు, రావూరి సురేష్ గారు,రావూరి నరేష్ గారు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రైతులకు యూరియా పంపిణీ చేసిన చైర్మన్ యారవ శ్రీనివాస్



**సామాన్యుడి అస్త్రం ప్రకాశం :** ప్రకాశం జిల్లా,పామూరు,మండలం లోని వగ్గంపల్లి గ్రామ సచివాలయం లో కనిగిరి శాసనసభ్యులు గౌరవనీయులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న కనిగిరి ఛైర్మన్ యారవ శ్రీనివాస్ ఈ సందర్భంగా యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ కనిగిరి పరిధిలో ఎక్కడ కూడా రైతులకు యూరియా కొరత లేదు అని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వగ్గంపల్లి సర్పంచ్ సుబ్బయ్య,గ్రామ టీడీపీ అధ్యక్షులు బైరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు హాజరవడం జరిగింది.

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడిగా జూలూరుపాడు వాసి చంద్ర నరేంద్ర కుమార్



**సామాన్యుడి అస్త్రం వైరా :** ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభలలో ఏకగ్రీవంగా చంద్ర నరేంద్ర కుమార్ ను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది, విద్యార్థి రాజకీయాల నుంచి రాష్ట్ర నాయకులుగా , సిపిఐ జూలూరుపాడు మండల కార్యదర్శి గా,సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యునిగా గతంలో పనిచేసి ప్రముఖ న్యాయవాదిగా ఉన్న నరేంద్ర కుమార్ ప్రస్తుతం సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు గా తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా, సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు, ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన రాష్ట్ర మహాసభల లో ఆయనను పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పార్టీని మరింత బలోపేతం చేయడంలో కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు , సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు రావు ,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబీర్ పాషా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు



**సామాన్యుడి అస్త్రం భద్రాద్రి కొత్తగూడెం :** జూలూరుపాడు లోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ ఐక్యవేదిక సంఘాల పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో . 2 నందు నీ సవరణ చేయాలని నిరసన చేస్తున్న టీఎస్ టిడిఎఫ్ జిల్లా కార్యదర్శి నేతాజీ మరియు టి ఎస్ టి డి ఎఫ్ అధ్యక్షులు గూగుల్ సీతారాములు, మండల మహిళా కార్యదర్శి ధరావత్ స్వరూప రాణి, టిపిటిఎఫ్ అధ్యక్షులు మహేష్ మరియు పద్మ నిరసనలు వ్యక్తం చేశారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి.





**ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు ఇబ్బంది తలెత్తకుండా గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకోవాలి.**

**మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసారిగా ఏర్పాటు చేసుకోవాలి.**

**గణేష్ నవరాత్రి వేడుకలు సందర్భంగా డి.జె లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు.**

**నిర్ణిత సమయానికి శోభాయాత్ర పూర్తి చేస్తూ పోలీస్ వారికి సహకరించాలి.**

**సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన క్రిమినల్ కేసులు.**

**సామాన్యుడు అస్త్రం రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక కల్యాణ మండపంలో హిందు ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేసి గణేష్ నవరాత్రి ఉత్సవాలు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పాటించవలసిన నియమ నిబంధనాలపై దిశ నిర్దేశం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ వారికి సహకరిస్తు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని ,పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు .ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు ఇబ్బంది తలెత్తకుండా గణేష్ మండపాలను పోలీస్ వారు అనుమతితో ఏర్పాటు చేసుకోవాలని,నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి,ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలని,చివరి రోజు మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా సహకరించాలన్నారు. మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదని,ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేయలని, మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే వారితో పాటుగా మండపాల నిర్వహకులు పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు .ప్రతి మండపం వద్ద విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు,బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు మండపాలు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. నవరాత్రి వేడుకలు సందర్భంగా మండపాల వద్ద, శోభాయాత్రలో డి.జె లకు అనుమతి లేదు... గణేష్ నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల్లో , శోభాయాత్ర రోజున డీజే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు.అనుమతి లేకుండా డీజే మండపాల్లో కానీ నిమార్జనం రోజున ఉపయోగిస్తే డీజే యజమానులతో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే పోలీస్ వారి అనుమతితో మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు.

**లిసోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా...**
సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ గారు తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా ,పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్.ఐ లు శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.


# బ్యాట్ కోసం సహస్రను చంపేశాడు



**హైదరాబాద్ :** హైదరాబాద్ కూకట్ పల్లిలో బాలికను హత్య చేసిన బాలుడి ఘటనలో పోలీసులు అధికారిక ప్రకటన చేశారు. ప్రచారం జరుగుతున్నట్లుగా డబ్బుల దొంగతనం కోసం ఈ హత్య జరగలేదని.. క్రికెట్ బ్యాట్ కోసమే హత్య జరిగిదని సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బాలుడే హత్య చేశాడని అన్ని ఆధారాలు ఉన్నాయని.. దొంగతనం కోసం నెల రోజుల ముందే బాలుడు ప్లాన్ చేసుకున్నట్లుగాతెలిపారు. బాలిక హత్యకు వాడిన కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నమని పోలీసులు తెలిపారు. రెండు కుటుంబాలకు పరిచయాలు ఉన్నాయి. ఇరువురి ఇళ్లల్లో ఏవైనా వేడుకలు జరిగితే వచ్చిపోతూంటారు. గత ఏడాది సహస్ర బర్త్ డే వేడుకలకూ ఆ బాలుడు వెళ్లాడు. సహస్ర తమ్ముడితోనూ నిందితుడు స్నేహంగానే ఉంటూ ఇద్దరూ క్రికెట్ ఆడేవారు. సహస్ర తమ్ముడి వద్ద క్రికెట్ బ్యాట్ ఉంది. అది ఇవ్వాలని అడిగినా ఎప్పుడూ ఇవ్వకపోవడంతో దాన్ని గొందతనం చేయాలని అనుకున్నాడు. ఓటీటీలు ఎక్కువగా చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం చేయడానికి ప్రణాళిక వేసుకున్నాడు. నెల రోజుల పాటు ఇందు కోసం పరిస్థితులు గమనిస్తూ వస్తున్నాడు. ఓటీటీలో క్రైమ్ థ్రిల్లర్ చూసే అలవాటు ఉన్న బాలుడు.. దొంగతనం ఎలా చేయాలో బాలుడు ముందుగానే స్లిప్‌లో రాసుకున్నాడు. చివరిలో మిషన్ డన్ అని కూడా స్లిప్‌లో రాసుకున్నాడు. సహస్ర ఇంట్లో అందరూ పనులకు వెళ్లారని తెలుసుకున్న బ్యాట్ దొంగతనం కోసం సహస్ర ఇంటికి వెళ్లాడు. కిచెన్ లో ఉన్న బ్యాట్ తీసుకుని వెళ్తుంటే సహస్ర గుర్తించి చొక్కా పట్టుకుంది. ఆపై బాలికను తోసేసి కళ్లుమూసి విచక్షణ రహితంగా కత్తితో పొడిచాడని పోలీసులు తెలిపారు. సహస్ర హత్య తరువాత బాలుడు తల్లికి కూడా అనుమానం వచ్చింది. ఆ విషయాన్ని బాలుడ్ని కూడా అడిగింది. అయితే తాను చంపలేదని.. కానీ నువ్వే నన్ను పట్టించేలా ఉన్నావ్ అని తల్లిపై తిరగబడినట్లుగా పోలీసులు చెప్పారు. పోలీసులకు బాలుడుపై ముందే అనుమానం వచ్చిందని.. ప్రాసెస్ ప్రకారం విచారిస్తూ వచ్చే సరికి ఆలస్యం అయింది. వేరే వారు కూడా గోడ వద్ద బాలుడు తచ్చాడుతూ ఉన్న విషయాన్ని చూసి మాకు చెప్పారని పోలీసులు ప్రకటిచం?రు. మర్డర్ తరువాత బాలుడు షర్ట్ కు రక్తం మరకలు అంటుకున్నాయని.. దండెం మీద ఆరేసిన షర్టును అడ్డుపెట్టుకొని ఇంట్లోకి వెళ్లి స్నానం చేశాడన్నారు. బాలుడు రెండు నెలల కిందట ఓ స్మార్ట్ ఫోన్ కొన్నాడని.. అతి ఎక్కడి నుంచి వచ్చిందో ఆరా తీస్తున్నామన్నారు. బాలుడి ఇంట్లో కూడా ఫోన్ కొనేందుకు డబ్బులు ఇవ్వలేదని.. దాన్ని బట్టి ఇతర నేరాలు లు ఇంకేమైనా చేశాడా అనే విషయంపై విచారణ చేస్తున్నామని సీపీ మహంతి తెలిపారు. ఓ చిన్న బ్యాట్ కోసం ఏ మాత్రం సంకోచించకుండా బాలిక ప్రాణాలు తీసిన బాలుడి ఉదంతం అందర్నీ షాక్‌కు గురి చేసింది. అయితే ఈ హత్య కేసులో ఆ బాలుడే కాదు.. అతని తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని..వారిపై కూడా కేసులు నమోదుచేయాలని సహస్ర తల్లిదండ్రులు డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేశారు.

**వాడిని వదలద్దు**
తన కూతురిని చంపిన బాలుడ్ని వదలొద్దని సహస్ర తండ్రి కృష్ణ అన్నారు. అన్యాయంగా తన కూతుర్ని పొట్టనపెట్టుకున్నాడని వాపోయారు. పక్కా ప్లాన్ చేసుకుని దొంగతనానికి వచ్చాడని..అడ్డొచ్చిన తన కూతుర్ని చంపేశాడని అన్నారు సహస్ర తండ్రి కృష్ణ. తన కూతుర్ని చంపేసినవాడికి బతికే హక్కు లేదు. హంతకుడు బాలుడు కాదు.. పెద్దవాడే అని చెబుతున్నారాయన. సహస్రను చంపిన వాడికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు.అటు సహస్రను చంపిన బాలుడ్ని విడిచిపెట్టొద్దని డిమాండ్ చేశారు పెదనాన్న యాదయ్య. సహస్రలాగే బాలుడ్ని కూడా శిక్షించాలన్నారు. చిన్న వయసులో ఇంత క్రిమినల్ మైండ్ ఉందని.. రేపు బయటకు వస్తే మరో ఘోరం చేయరన్న గ్యారంటీ ఏంటని ప్రశ్నించారు. తమ బిడ్డలతో రోజూ ఆడుకుంటూ.. చివరకు సహస్ర పాలిట యముడిలా మారాడన్నారు యాదయ్య. బాలుడు కేవలం దొంగతనం కోసమే వచ్చాడని, సహస్ర అరిచిందనే చంపేశాడని చెబుతున్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో 1700 ఉద్యోగాలు



**హైదరాబాద్ :** లంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవల మెరుగుదల కోసం ఒక ముఖ్యమైన అడుగు వేసింది. వైద్యారోగ్య శాఖ పరిధిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ (ుఎఎఖ), ఆర్టీసీ ఆసుపత్రులలో మొత్తం 1,623 వైద్యుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో టీవీవీపీ ఆసుపత్రుల్లో 1,616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, ఆర్టీసీ ఆసుపత్రుల్లో ఏడు ఈ ప్రకటనను వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు విడుదల చేసింది ఆన్‌లైన్ దరఖాస్తులు సెప్టెంబరు 8 నుంచి సెప్టెంబరు 22 వరకు అందుబాటులో ఉంటాయి. అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టులను మల్టీజోన్-1 (858), మల్టీజోన్-2 (765) పరిధిలో భర్తీ చేయనున్నారు. వివిధ స్పెషలిస్టుల పోస్టులు కూడా ఈ నోటిఫికేషన్‌లో భాగంగా ఉన్నాయి.ఈ నియామ కాల ద్వారా ఎంపికైన వైద్యులు ప్రైవేటు ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నియామకాలు పూర్తయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న తీవ్రమైన వైద్యుల కొరత తీరుతుంది. ప్రస్తుతం, టీవీవీపీ పరిధిలోని 178 ఆసుపత్రుల్లో మొత్తం 4,357 వైద్యుల పోస్టులు మంజూరైనప్పటికీ, కేవలం 1,369 మంది రెగ్యులర్, 565 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ఈ తాజా నియామకాలతో పల్లె ప్రజలకు వైద్యసేవలు అందించే జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల లభ్యత గణనీయంగా పెరుగుతుంది.ప్రస్తుతం కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న వైద్యులను ప్రోత్సహించడానికి.. వారికి 20 పాయింట్లు అదనంగా కలపనున్నారు. ఈ నిర్ణయం వారి సేవలను గుర్తించి, వారిని రెగ్యులర్ చేయడానికి ఒక అవకాశాన్ని కల్పిస్తుంది. పూర్తి సమాచారం కోసం అభ్యర్థులు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఈ నియామ కాలతో రాష్ట్రంలో ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరింత బలోపే తం అవుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.ఇక రెవెన్యూ శాఖలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూడా శుభవార్త. ప్రభుత్వం ఈ శాఖలో మరిన్ని పోస్టులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రెవెన్యూ శాఖలో మొత్తం 217 కొత్త పోస్టుల భర్తీకి మార్గం సుగమమైంది. ఈ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయనున్నారు. తెలంగాణలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి, వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలంగా నిలిచిపోయిన నియామక ప్రక్రియలు తిరిగి ప్రారంభం కావడం వారికి ఆశను కల్పిస్తోంది. తాజాగా మంజూరైన 217 పోస్టులు ఏడు జిల్లాల్లో ఉన్నాయి. ఈ పోస్టులకు సంబంధించి త్వరలోనే అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది.

## శంకరపట్నం కస్తూరిబా పాఠశాలలో 9 మంది విద్యార్థులపై ఎలుకల దాడి

**కరీంనగర్ :** నెల క్రితం సైదాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల పై ఎలుకల దాడి ఘటన మరవక ముందే శంకరపట్నం కస్తూర్బా బాలికల విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థులపై ఎలుకలు దాడి చేసి గాయపర్చడం కలకలం సృష్టిస్తుంది.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం లో విద్యార్థినుల పై ఎలుకలు దాడి చేశాయి. ఒకే సారి తొమ్మిది మంది విద్యార్థినుల పై దాడి చేసి గాయపర్చాయి. దీంతో భయాందోళాలకు గురైన విద్యార్థినులు సంబంధిత ప్రిన్సిపాల్ కు సమాచారం అందించడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలిసి స్థానిక ఏంఈఓ కస్తూర్బా బాలికల విద్యాలయానికి చేరుకొని విచారణ చేశారు. తొమ్మిదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థుల పై ఎలుకలు దాడి చేసిన మాట వాస్తవమేనని వారికి చికిత్స అందించామని తెలిపారు. ఎలుకలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించామన్నారు. అయితే కస్తూర్బా పాఠశాల నుండి తొమ్మిది మంది విద్యార్థినులు ఎలుకలు కరిచాయని వచ్చారని వారికి చికిత్స అందించామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.బైట్ –

## హుజురాబాద్‌లో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు...

**కుక్కల బెడదకు చెక్ పెట్టేలా అధికారుల చర్యలు**

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో కుక్కల బెడదకు చెక్ పెట్టేలా హుజురాబాద్ మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వీధి కుక్కలను పట్టుకుని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. హుజురాబాద్ మునిసిపల్ పరిధిలో ఇటీవల కుక్కలు హల్చల్ చేస్తున్నాయి. కోతులతో పాటు కుక్కలు దాడి చేసి గాయపరుస్తుండడంతో వాటిని పట్టుకొని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసే పనిలో మున్సిపల్ అధికారులు నిమగ్నమయ్యారు. కుక్కలను పట్టుకోవడానికి యు పి నుండి ప్రత్యేక టీమ్ ను రంగం లో దించారు. పట్టణంలో పలు విధుల్లో తిరుగుతూ వలల సహాయంతో వాటిని పట్టుకొని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించారు. వాటిని ఒక రోజు అబ్జర్వేషన్ లో పెట్టి అనంతరం స్టెరిలెజేషన్ తరువాత వ్యాక్సిన్ ఇచ్చి తిరిగి అదే ప్రదేశం లో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

## వైన్స్ టెండర్లలో అరెకటికలకు ప్రభుత్వం 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

**మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించిన అరెకటిక అభివృద్ధి సంఘం ప్రతినిధులు**

**హైదరాబాద్ :** మటన్ వృత్తి- సారా వృత్తి జన్మత: ఐన అరెకటికలకు ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని అరెకటిక అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సచివాలయం లో సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అద్యక్షులు భూంపల్లి అశోక్ దాదా, ఉపాధ్యక్షులు జి రమేష్, కె.వెంకటేశ్వర్ , ఎం నాగ శేషు జాయింట్ సెక్రెటరీ జె.శ్రీనివాస్, ట్రెజరర్ కేడి దినేష్, కేడి గోపాల్ జి, మొదలగు వారితో కలిసి మాట్లాడారు. మాదే అయినా మాకు గత ప్రభుత్వం 2021 సం.లో నూతన ఎక్సైజ్ పాలసీలో సైతం అన్యాయం చేసింది. అప్పటి ఎక్సైజ్శాఖామంత్రి గౌడ్లకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% ఏ మాత్రం సంబంధంలేని వీరికి కట్టబెట్టిండు. మాకు న్యాయం చేయండని అనేక ఉద్యమాలు చేసినా, మెమోరాండాలు ఇచ్చినా మా అరె కటికలకు న్యాయం జరుగలేదు. ఏ ఒక్కటి ఇవ్వలేదు.మా సుటన్ వృత్తిపై 9 మేకల మండీలపై ప్రతియేటా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. యాభైకి పైగా ఉన్న అంగళ్ళపై కోట్లాది రూ.ల ఆదాయం వస్తుంది. ప్రభుత్వ ఖజానాకు ప్రత్యక్షంగా పరోక్షంగా మా కులవృత్తి ఆర్థిక వనరులుగా ఉపయోగపడుతుంది. అయినా ఈ 79 సం.రాల కాలంలో మా కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏ ప్రభుత్వం ఇవ్వలేదు. మమ్మల్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు.మా అరెకటికలకు ప్రభుత్వం వెంటనే రూ.500 కోట్లతో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని,.(3) ప్రభుత్వం బిసి-డి నుండి బిసి ఎ హోదా కల్పిస్తూ జి.ఓ. తేవాలని,.(4) ప్రభుత్వం రాష్ట్రంలోని మేకల మండిలను ఆధునికరించి అరెకటికలకు అప్పగించాలని,.(5) ఇంటిగ్రేటెడ్ మటన్ మార్కెట్లలో అరెకటికలకు పూర్తి హక్కు కల్పిస్తూ జీవో తేవాలని,.(6) మేకలు తేవడానికిపోయి వస్తున్న ఆరె కటికలకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ రూ.25 లక్షలు వర్తింపచేస్తూ ప్రత్యేక జిఓ తీసుకురావాలని డిమాండ్ చేసారు..

## సిటోలో ఫ్రీగా గణేశ విగ్రహాల పంపిణీ

**హైదరాబాద్ :** వినాయక ఉత్సవాల సందడి మొదలైపోయింది. భారీ విగ్రహాల ఏర్పాటులో ఉత్సవ కమిటీలు బిజీగా ఉంటే కనీసం ఇంట్లో అయినా మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకుందామని కొందరు ప్రజలు ఆలోచిస్తున్నారు. అలాంటి వారందరికీ హెచ్ఎండీఏ గుడ్ న్యూస్ చెప్పింది. మీ ప్రాంతం వద్ద హెచ్ఎండీఏ సిబ్బంది వచ్చి విగ్రహాలు పంపిణీ చేస్తారు. హైదరాబాద్ వ్యాప్తంగా 34 ప్రాంతాల్లో ఈ పంపణీ కార్యక్రమం చేపట్టనున్నారు. ఆగస్టు 24వ తేదీ ఆదివారం నుంచి హైదరాబాద్ వ్యాప్తంగా హెచ్ఎండీఏ మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనుంది. 8 ఇంచులు ఉన్న మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు అందివ్వబోతోంది. మట్టి విగ్రహాలను ప్రోత్సహించి కాలుష్యం నుంచి భావితరాలను కాపాడాలని ఉద్దేశంతో ఇలా మట్టి విగ్రహాల పంపిణీని 2017ను ప్రారంభించారు.కొన్ని స్వచ్ఛంద సంస్థలను ఇందులో భాగం చేసిన హెచ్ఎండీఏ 24వ తేదీ నుంచి 26వరకు రెండు రోజుల పాటు మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేస్తారు. దాదాపు లక్షకుపైగా విగ్రహాలను సిద్ధం చేసినట్టు అధికారులు చెబుతున్నారు. పర్యావరణహితంగా పండగలు చేసుకునే వాతావరణం కల్పించే ఉద్దేశంతో ఈ ప్రక్రియకు పూనుకున్నట్టు అధికారులు వివరించారు.

## బతుకమ్మ పండుగకు ఇందిరమ్మ చీరలు

**హైదరాబాద్ :** తెలంగాణలో దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పేందుకు రెడీ అవుతోంది. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కానుక ఇవ్వాలని భావిస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను కానుకగా ఇవ్వనుంది. గతంలో బతుకమ్మ చీరల పేరుతో వీటిని పంపిణీ చేసేది. కానీ ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరుతో వీటిని అందిస్తోంది. త్వరలోనే వీటి పంపిణీని ప్రారంభించనున్నారు.దసరా అంటే తెలంగాణలో చాలా పెద్ద పండుగ. దసరా సందర్భంగా తెలంగాణలో ఎంతో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుంటారు. మిగతా పండగల సంగతి ఎలా ఉన్నా సరే దసరాకు మాత్రం ప్రతి ఒక్కరు తమ కుటుంబంతో కలిసుండాలని కోరుకుంటారు. అందుకే ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఎక్కడెక్కడో ఉన్న వారు సైతం సొంత గ్రామాలకు చేరుకుంటారు. కుటుంబంతో కలిసి సంతోషంగా పండుగ చేసుకుంటారు. ఇక దసరా పెద్ద పండుగ కావడంతో ప్రభుత్వాలు కూడా పండుగ వేళ ప్రత్యేకంగా కానుకలు ఇస్తుంటాయి. ఈక్రమంలో తాజాగా బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు సర్కార్ మంచి బహుమతి అది కూడా రెండు ఇవ్వాలని భావిస్తోంది. ఆ వివరాలు..తెలంగాణలో దసరా పెద్ద పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక కానుక ఇచ్చేందుకు రెడీ అవుతోంది. అదే ఇందిరమ్మ చీరలు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో వీటిని పంపిణీ చేసేది. ఈసారి కాంగ్రెస్ గవర్నమెంట్ ఇందిరమ్మ చీరల పేరుతో మహిళలకు బతుకమ్మ కానుక ఇవ్వనుంది. దీనిలో భాగంగా ప్రభుత్వం మహిళా పొదుపు సంఘాలకు అందించే 'ఇందిరమ్మ' చీరల ఉత్పత్తిని వేగవంతం చేసింది. పొదుపు సంఘాల్లోని మహిళలకు ఒక్కొక్కరికి రెండు చీరలను ఉచితంగా పండుగ కానుకగా ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ రెడీ అవుతోంది. ఇందుకోసం సిరిసిల్ల నేతన్నలకు సర్కార్ ఆర్డర్ ఇచ్చింది. మహిళలకు పంపిణీ చేయడం కోసం 65 లక్షల చీరల తయారీకి ఆదేశించింది. ఇందుకు గాను 2 విడతల్లో 9 కోట్ల మీటర్ల వస్త్రం అందించింది.సిరిసిల్ల పట్టణంలో నేత కార్మికులు అధికంగా ఉంటారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ.. వీరికి సంవత్సరం అంతా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. దీనిలో భాగంగా ఫిబ్రవరిలోనే 'ఇందిరా మహిళా శక్తి' స్కీమ్ లో భాగంగా చీరలు తయారు చేసేందుకు ఆర్డర్ ఇచ్చింది.

# భారత్‌కు అమెరికా కొత్త రాయబారి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సన్నిహిత సహాయకుల్లో ఒకరైన సెర్జియో గోర్‌ను భారత్‌కు తదుపరి రాయబారిగా నామినేట్ చేశారు. అయితే ఈ నియామకం సాధారణ రాజకీయ ప్రక్రియ కంటే ఎక్కువగా వివాదాలతో ముడిపడి ఉంది. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్... సెర్జియో గోర్‌ను ఏకంగా 'పాము' అని సంబోధించడం గమనార్హం. ఈ వ్యాఖ్య వెనుక ట్రంప్ పరిపాలనలోని అంతర్గత విభేదాలు, అధికార పోరు ఉన్నట్లు స్పష్టమవుతోంది.

**ఎవరీ సెర్జియో గోర్?**

మాల్టా నుంచి అమెరికాకు వలస వచ్చిన సెర్జియో గోర్, 1999లో అమెరికా పౌరసత్వం స్వీకరించారు. రిపబ్లికన్ పార్టీలో చేరి రాజకీయంగా వేగంగా ఎదిగారు. 2020లో ట్రంప్ ఎన్నికల ప్రచార బృందంలో చేరి నిధుల సేకరణలో ముఖ్య పాత్ర పోషించారు. అనంతరం వైట్‌హౌస్‌లో ఏకంగా 4,000 మంది ఫెడరల్ ఉద్యోగుల నియామకాలను పర్యవేక్షించే 'ప్రెసిడెన్షియల్ పర్సనల్ ఆఫీస్' డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు చేపట్టారు.

**మస్క్‌తో వివాదం ఏమిటి?**

ఈ ఏడాది జూన్‌లో న్యూయార్క్ పోస్ట్ పత్రిక ప్రచురించిన ఒక కథనమే ఈ వివాదానికి మూలం. గోర్‌కు సంబంధించిన శాశ్వత భద్రతా క్లియరెన్స్ పత్రాలు ఇంకా పూర్తి కాలేదని ఆ కథనం పేర్కొంది. వైట్‌హౌస్ ఈ వార్తను ఖండించినప్పటికీ, ఎలాన్ మస్క్ ఆ కథనాన్ని షేర్ చేస్తూ గోర్‌ను 'పాము లాంటోడు' అని తీవ్రంగా విమర్శించారు. ఈ వివాదం కేవలం సెక్యూరిటీ క్లియరెన్స్‌కు మాత్రమే పరిమితం కాలేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో ట్రంప్ ప్రభుత్వంలో మస్క్ ప్రభావం పెరుగుతున్న సమయంలో, గోర్ తెరవెనుక చక్రం తిప్పినట్లు ఆరోపణలున్నాయి. మస్క్‌ను కీలక సమావేశాలకు రాకుండా అడ్డుకోవడం, ఆయన మిత్రుడైన జారెడ్ ఐసాక్‌మన్ గతంలో డెమోక్రాట్లకు విరాళాలు ఇచ్చారంటూ ట్రంప్‌కు తప్పుడు సమాచారం ఇవ్వడం వంటి చర్యలతో మస్క్, ట్రంప్ మధ్య అపనమ్మకాన్ని సృష్టించారని సమాచారం. ఈ పరిణామాలే చివరకు మస్క్ తన పదవికి రాజీనామా చేయడానికి, ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి దారితీశాయి. ఇప్పుడు అదే సెర్జియో గోర్‌ను భారత్ వంటి వ్యూహాత్మక దేశానికి రాయబారిగా ట్రంప్ నామినేట్ చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# తెలుగు సెంటిమెంట్ పండుతుందా?

-మొదటిపేజీ తరువాయి

ఆరోపణలకు బలం చేకూర్చినట్లవుతుందన్నది వారి భయం కావచ్చు. అలాగని బీజేపీ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతిస్తే బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసిపోయాయన్న కాంగ్రెస్ ప్రచారానికి బలం చేకూరినట్టు అవుతుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు ఉన్న నాలుగు ఓట్లు ఎవరికి పడతాయన్నది ఆసక్తికరంగా మారింది. తటస్థంగా ఉండే అవకాశం ఉంది. పీవీ నరసింహారావు నంద్యాల నుంచి లోక్‌సభకు పోటీ చేసినప్పుడు టీడీపీ ఆయనకు మద్దతిచ్చిన మాట వాస్తవమే కానీ.. తరువాతి కాలంలో పీవీ తన ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు టీడీపీని చీల్చి ఏడుగురు ఎంపీలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. పైగా... పీవీ ప్రధానిగా ఉండగా.. ఆ తరువాత కూడా కాంగ్రెస్ పార్టీ ఆయనకు తగిన గౌరవం ఇవ్వలేదన్న విషయాన్ని బీజేపీ, బీఆర్ఎస్‌లు ఇప్పుడు ఎత్తి చూపుతున్నాయి. పీవీ మరణాంతరం ఆయన భౌతిక కాయాన్ని ఏఐసీసీ ఆఫీస్ ఆవరణలోకి అనుమతించలేదని ఆ పార్టీలు వ్యాఖ్యానిస్తున్నాయి. వీటికి కాంగ్రెస్ సమాధానం ఇచ్చే పరిస్థితి లేదు. ఇంకో విషయం. ప్రముఖ నేత నీలం సంజీవరెడ్డి తొలిసారి కాంగ్రెస్ అధికారిక అభ్యర్థిగా రాష్ట్రపతి పదవికి పోటీ చేసినప్పుడు ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పార్టీ నిర్ణయాన్ని కాదని స్వతంత్ర అభ్యర్థి వీవీ గిరికి మద్దతిచ్చారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నీలం సంజీవరెడ్డికి కాకుండా వీవీ గిరికి మద్దతిచ్చింది. ఆ సమయంలో కాసు బ్రహ్మానందరెడ్డి సీఎంగా ఉన్నారు. అప్పుడు కూడా తెలుగు సెంటిమెంట్ పట్టించుకోలేదన్నమాట. నీలం సంజీవరెడ్డి రెండోసారి జనతా పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు. తెలుగువాడైన వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతి పదవికి పోటీ చేసినప్పుడు తెలంగాణ కాంగ్రెస్ సపోర్టు చేసిందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అప్పట్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ గోపాలకృష్ణ గాంధీని బలపరిచింది.

ఇక ఏపీ విషయాన్ని చూస్తే రెండు సభలలో కలిపి తెలుగుదేశం కు 17 మంది ఎంపీల బలం ఉంది. జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. బీజేపీకి ఆరుగురు సభ్యులు ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌కు 11 మంది ఎంపీలున్నారు. తమకు మద్దతివ్వాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాద్ సింగ్ వైసీపీ అధ్యక్షుడు జగన్ ను కోరారు. రాజ్యాంగ పదవులకు ఎన్నిక జరిగినప్పుడు అనుసరించడానికి జగన్ ఒక పద్ధతి పెట్టుకున్నారు. ఆ ప్రకారమే ఎన్డీయేకు మద్దతిస్తున్నట్లు శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. ఇక టీడీపీ, జనసేనలు ఎన్డీయేలోనే ఉన్నందున అవి సుదర్శనరెడ్డికి ఓటు వేసే పరిస్థితి లేదు. చంద్రబాబుకు, రేవంత్ రెడ్డి కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ రాజకీయంగా ఉప రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెస్ కూటమికి టీడీపీ మద్దతు ఇవ్వలేదు. కాకపోతే జస్టిస్ సుదర్శనరెడ్డి తనకు చంద్రబాబుతో ఉన్న సంబంధాల గురించి వ్యాఖ్యానించిన తీరు ఆసక్తికరంగా ఉంది. చంద్రబాబుతో ప్రత్యేక అనుబంధం ఉందని కాని, సంబంధం లేదని కానీ చెప్పలేనని ఆయన అంటున్నారు. 1995లో ఎన్టీఆర్, చంద్రబాబుల మధ్య జరిగిన న్యాయ పోరాటానికి సంబంధించి తీర్పు ఇచ్చిన బెంచ్‌లో తాను కూడా సభ్యుడనని ఆయన వెల్లడించారు. చంద్రబాబు మంచి, చెడు బేరీజు వేసుకోవచ్చని, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయన సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. సుదర్శనరెడ్డి వ్యూహాత్మకంగా మాట్లాడినా చంద్రబాబు ఇప్పటికిప్పుడు ఎన్డీయేను కాదనే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఒక ప్రకటన చేస్తూ సుదర్శనరెడ్డికి మద్దతు ఇచ్చి తన కృతజ్ఞత తెలుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చంద్రబాబుపై ఆశలు పెంచుకుంటున్నట్లుగా ఉంది. బీహారు శాసనసభ ఎన్నికలలో బీజేపీ కూటమి ఓడిపోతే, కేంద్రంలో మోడీ ప్రభుత్వం పడిపోయే అవకాశం ఉందని, చంద్రబాబు ఎన్డీయే నుంచి బయటకు వస్తారని కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అల్కా లాంబా జోస్యం చెప్పారు. భవిష్యత్తులో ఏమి జరుగుతుందో చెప్పలేం కాని చంద్రబాబుతో కాంగ్రెస్‌కు ఉన్న రహస్య సంబంధాలను ఆమె తెలియచేసినట్లుగా ఉంది. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీతో చంద్రబాబు హాట్ లైన్ పెట్టుకున్నారని ఇప్పటికే మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తెలంగాణ వరకు చూస్తే లోక్ సభలో కాంగ్రెస్‌కు ఎనిమిది, రాజ్యసభలో ముగ్గురు సభ్యులు ఉన్నారు. బీజేపీకి 8 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. ఎంఐఎంకు ఒకటి, బీఆర్ఎస్‌కు నాలుగు రాజ్యసభ స్థానాలూ ఉన్నాయి. ఈ రకంగా చూస్తే సుదర్శనరెడ్డికి కేవలం ఈ 12 మంది మద్దతు మాత్రమే లభించే పరిస్థితి ఉంది. కాగా తెలుగు సెంటిమెంట్‌ను రేవంత్ రెడ్డి వాడితే, బీజేపీ కూటమి తమిళ సెంటిమెంట్ వాడే అవకాశం ఉంటుంది. అక్కడ మెజార్టీ స్థానాలు డీఎంకే పార్టీకి ఉన్నాయి. కాంగ్రెస్, డీఎంకేలు ఒకే కూటమిలో ఉన్నాయి. అక్కడ బీజేపీ పక్షాన ఒక్క ఎంపీ కూడా లేరు. అన్నాడీఎంకేకు మాత్రం ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఉన్నారు. మిగిలిన వారు డీఎంకే, కాంగ్రెస్ కూటమికి చెందినవారే. అయినప్పటికీ తమిళనాడుకు చెందిన బీజేపీ నేతను ఉప రాష్ట్రపతి పదవికి పోటీలో దించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ ఈ ఎంపిక చేసి ఉండవచ్చు. పోటీచేస్తున్న రాధాకృష్ణన్ తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో, సుదర్శనరెడ్డి తెలుగు రాష్ట్రాల నుంచి మెజార్టీ మద్దతు పొందలేరన్నమాట. కాగా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పదే,పదే ప్రస్తావిస్తున్న కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి రెడ్డి అగ్రవర్ణాలకు చెందిన ప్రముఖుడిని అభ్యర్థిగా ఎలా పెడతారని బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రశ్నిస్తున్నాయి. సుదర్శనరెడ్డి గెలిస్తే బీసీ రిజర్వేషన్లకు కేంద్రంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంటుందని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఇది కూడా మోకాలికి, బోడు గుండుకు ముడిపెట్టడమే. కాగా ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్ బీసీ వర్గానికి చెందినవారని బీజేపీ ప్రచారం చేస్తోంది. అందువల్ల కాంగ్రెస్ బీసీ కార్డు ఈ సందర్భంగా పనిచేసే అవకాశం ఉండదు. మొత్తం మీద జస్టిస్ సుదర్శనరెడ్డిని ఎంపిక చేయడం ద్వారా కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి తన పరపతి పెంచుకునే అవకాశం ఉంది. అంతకు తప్ప ఆయన ప్రయోగించిన తెలుగు సెంటిమెంట్ కాని, బిసి రిజర్వేషన్ ల వాదన కాని ఫలించే పరిస్థితి కనిపించడం లేదు.



# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు..



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా నోటీసులు ఇచ్చారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో నిన్న ఐదుగురికి నోటీసులు పంపించారు. నేడు మరో ఐదుగురికి నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. కాగా, న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాత నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. దీంతో, తెలంగాణ రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అయితే, స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఇక, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. అదేవిధంగా మరో నలుగురు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ నుంచి నోటీసులు అందినట్లుగా సమాచారం. అయితే, స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు వచ్చిన నోటీసులకు త్వరలోనే సమాధానమిస్తానని అన్నారు. తాను అసలు పార్టీ మారలేదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మరోవైపు.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఇంకా స్పీకర్ నోటీసులు అందలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్. ఆ తర్వాత కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అయితే, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేకి నోటీసులపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకూ బీఆర్ఎస్‌కు రాజీనామా చేయని సంజయ్. దీంతో, సంజయ్‌కు నోటీసులు ఇస్తారా? లేదా? అని స్థానికంగా చర్చ నడుస్తోంది.

## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. 1967, 1977లలో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చినట్టే, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు కూడా ఘన విజయాన్ని అందిస్తారని ఆయన అన్నారు. మధురైలో జరిగిన పార్టీ రెండో రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం కావడంపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధురై సభను చరిత్రలో ఒక కీలక మలుపుగా అభివర్ణించిన విజయ్, సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూసి తన హృదయం గర్వంతో, ఆనందంతో నిండిపోయిందని తెలిపారు. "సముద్రమంతా మధురైలో కలిసినట్టుగా ప్రజలు తరలివచ్చారు. ఇంతటి ప్రేమను పొందడానికి నేనేం తపస్సు చేశానో అర్థం కావడం లేదు. మీరంతా నా కుటుంబంగా దొరికినందుకు ఆ భగవంతుడికి, ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. తమ రాజకీయాలు ఎల్లప్పుడూ విభజన శక్తులకు, ప్రభుత్వంలోని కపట నాటకాలకు వ్యతిరేకంగానే ఉంటాయని విజయ్ స్పష్టం చేశారు. "మా స్పష్టమైన, రాజీలేని వైఖరిని ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఇకపై ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు సాగుతాం. ఎందుకంటే, పనే రాజకీయాల మాతృభాష" అని ఆయన అన్నారు. తమపై వచ్చే విమర్శల నుంచి కేవలం మంచిని మాత్రమే స్వీకరించి, ప్రతికూలతలను చిరునవ్వుతో తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన పార్టీ ఆఫీస్ బేరర్లు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలకు విజయ్ ధన్యవాదాలు తెలిపారు. తమ రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలు, నిజాయతీ పునాదులపై ప్రజా కేంద్రకంగానే సాగుతాయని ఆయన పునరుద్ఘాటించారు. స్వచ్ఛమైన, ప్రజల కోసం పనిచేసే రాజకీయ అధికారాన్ని సాధించి తీరుతామని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## విధానాల రూపకల్పనకు కులగణన తప్పనిసరి

సల్వా జుడుం కేసులో తాను ఇచ్చిన తీర్పుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆ తీర్పు తన వ్యక్తిగత అభిప్రాయం కాదని, అది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అని ఆయన స్పష్టం చేశారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలో రాజ్యాంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని, ప్రజాస్వామ్యంలో లోటు స్పష్టంగా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. "సల్వా జుడుంపై సుప్రీంకోర్టు ఇచ్చిన 40 పేజీల తీర్పును అమిత్ షా గనుక చదివి ఉంటే, ఆయన ఆ రకమైన వ్యాఖ్యలు చేసేవారు కాదు" అని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. విపక్షాలన్నీ ఏకగ్రీవంగా తనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం గౌరవంగా భావిస్తున్నానని, ఇది దేశంలోని 64 శాతం ప్రజల ప్రాతినిధ్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికలు కేవలం వ్యక్తుల మధ్య పోటీ కాదని, రెండు భిన్నమైన భావజాలాల మధ్య జరుగుతున్న పోరాటమని ఆయన అభివర్ణించారు. దేశంలో సామాజిక, ఆర్థిక విధానాల రూపకల్పన కోసం కులగణన చేపట్టడం అత్యవసరమని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు జాతీయ ప్రాముఖ్యత ఉన్న అంశాలపై అధికార, విపక్ష పార్టీల మధ్య సమన్వయం ఉండేదని, కానీ ప్రస్తుత రాజకీయాల్లో ఆ పరిస్థితి కనిపించడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం అనేది ఒక నిరసన రూపమే అయినా, అది ప్రజాస్వామ్య ప్రక్రియలో నిత్యకృత్యంగా మారకూడదని ఆయన హితవు పలికారు. "భారత్ ఇప్పటికీ రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య దేశమే, కానీ దానిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చలే కానీ, వ్యక్తిగత ఘర్షణలు కావు" అని జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి గతంలో సల్వా జుడుంపై ఇచ్చిన తీర్పు నక్సలిజం మనుగడకు అనుకూలంగా మారిందని, లేకపోతే 2020 నాటికే దేశంలో నక్సలిజం అంతరించిపోయేదని అమిత్ షా నిన్న తీవ్ర వ్యాఖ్యలు చేయడం తెలిసిందే.

## పార్లమెంటులో వీఐపీల భద్రతకు సవాల్‌గా మారిన 'నెంబర్.1 చెట్టు'

దేశ పరిపాలనకు కేంద్రమైన పార్లమెంట్‌లో భద్రత అత్యంత కఠినంగా ఉంటుంది. అలాంటి చోట ఓ చెట్టు భద్రతాధికారులకు తలనొప్పిగా మారింది. ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీ భద్రతకే ముప్పుగా పరిణమించిందన్న ఆందోళనలతో దాన్ని తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొత్త పార్లమెంట్ భవనంలోని గజ ద్వారం వద్ద పసుపు పూలతో ఉండే ఓ చెట్టు ఉంది. దీన్ని సిబ్బంది 'నెంబర్ 1 చెట్టు'గా పిలుస్తుంటారు. అయితే, ఈ చెట్టు బాగా పెరిగిపోవడంతో వీవీఐపీల రాకపోకలను పర్యవేక్షించడానికి ఇబ్బందిగా మారింది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు అత్యంత ముఖ్యమైన వ్యక్తులు ఇదే గేటు నుంచి రాకపోకలు సాగిస్తుండటంతో, స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) దీన్ని తీవ్రమైన భద్రతా లోపంగా గుర్తించింది. వెంటనే అప్రమత్తమైన ఎస్పీజీ, ఈ చెట్టును వేరే ప్రాంతానికి తరలించాలని సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ)కి సూచించింది. ఇందుకు ఢిల్లీ అటవీ శాఖ అనుమతి తప్పనిసరి కావడంతో, సీపీడబ్ల్యూడీ అధికారులు రూ.57 వేలు సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించారు. వచ్చే వారంలో ఈ చెట్టును పార్లమెంట్ ప్రాంగణంలోనే ఉన్న 'ప్రేరణ స్థల్'కు మార్చే ప్రక్రియను చేపట్టనున్నారు. దీనికి బదులుగా పార్లమెంట్ ఆవరణలో 10 కొత్త మొక్కలను నాటనున్నట్లు సీపీడబ్ల్యూడీ తెలిపింది.


## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!

-మొదటిపేజీ తరువాయి

నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు సమాచారం.

## యూరియా కొరత అధిగమించేందుకు సర్కార్ చర్యలు..!

-మొదటిపేజీ తరువాయి




కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే ఆర్ఎఫ్సిఎల్ నుండి గాని, ఎన్ఎఫ్సిఎల్ నుండి గాని రాష్ట్రానికి పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఆర్ఎఫ్సిఎల్ ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని మంత్రి అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

# భారత్‌తో సమస్య ఉంటే..

## ట్రంప్‌కు జైశంకర్ స్పష్టం

**న్యూఢిల్లీ:** రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తోందన్న ఏకైక కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని ఆయన మరోమారు స్పష్టం చేశారు. భారత్‌తో ఏదైనా సమస్య ఉన్న పక్షంలో ఈ దేశపు ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు జైశంకర్ స్పష్టం చేశారు. 'ఎకనమిక్ టైమ్స్' ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో ఎస్ జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రష్యా చమురు కొనుగోలు విషయంలో భారత్‌పై వెల్లువెత్తుతున్న విమర్శల అంశాన్ని ప్రస్తావించారు. భారత్–అమెరికా మధ్యవాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. అయితే మన దేశానికంటూ కొన్ని ప్రయోజనాలున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. మన రైతులు, చిన్నస్థాయి ఉత్పత్తిదారుల ప్రయోజాలను కాపాడేందుకే తమ ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, వ్యాపార అజెండాతో వ్యవహరిస్తున్న అమెరికా యంత్రాంగానికి మద్దతు పలుకుతూ, కొందరు తమపై నిందలు వేయడం హాస్యాస్పదమని జైశంకర్ పేర్కొన్నారు. నిజంగా మీకు(అమెరికాకు) భారత్‌తో సమస్య ఉంటే, ఈ దేశపు చమురును, శుద్ధి చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయకండి. వాటిని కొనాలంటూ మిమ్మల్ని ఎవరూ బలవంతం చేయడంలేదు. అవి మీకు నచ్చకపోతే కొనకండంటూ



జైశంకర్ స్పష్టం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల గురించి పూర్తిగా ప్రకటించడానికి ముందే, తాము రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తాము ఎలాంటి చర్చలు జరపలేమని జైశంకర్ అన్నారు.

**ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ మంత్రి**

భారత్ – పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము మధ్యవర్తిత్వం చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో దేశం జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టంచేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2025' సదస్సులో జైశంకర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది మే నెలలో భారత్–పాక్ మధ్య నాలుగు రోజులపాటు నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకుని సయోధ్య కుదిర్చిందని ట్రంప్ పదేపదే చెబుతున్న మాటల్లో నిజం లేదని అన్నారు. 'పాకిస్థాన్‌తో మా సంబంధాల్లో మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని 1970 నుంచి అంటే దాదాపు 50 ఏళ్లుగా దేశంలో ఒక జాతీయ ఏకాభిప్రాయం ఉంది' అని జైశంకర్ అన్నారు. భద్రత, ఆర్థిక సహకారం వంటి రంగాల్లో అమెరికా–పాకిస్థాన్ సంబంధాలు మళ్లీ బలపడుతున్న తరుణంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రెండుసార్లు అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనల్లో వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టోకరెన్సీ నిబంధనల వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జైశంకర్ దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని కూడా స్పష్టం చేశారు. 'రైతుల ప్రయోజనాలు, దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, మధ్యవర్తిత్వ వ్యతిరేకత వంటి అంశాల్లో ఈ ప్రభుత్వం చాలా నిక్కచ్చిగా ఉంది' అని ఎస్ జైశంకర్ అన్నారు. తమ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారు ఆ విషయాన్ని భారత ప్రజలకు ధైర్యంగా చెప్పాలని సవాల్ విసిరారు. 'రైతుల ప్రయోజనాలను కాపాడటానికి మీరు సిద్ధంగా లేరని ప్రజలకు చెప్పండి. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి మీరు విలువ ఇవ్వడంలేదని చెప్పండి. మేం మాత్రం వీటికి కట్టుబడి ఉంటాం. వాటిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తాం' అని జైశంకర్ గట్టిగానే అన్నారు.

# చైనాకు మోడీ ప్రోగ్రామ్ ఫిక్స్

**న్యూఢిల్లీ :** ఆగస్టు 31న జరిగే షాంఘై సహకార సంస్థ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఇటీవలి కాలంలో, ముఖ్యంగా తూర్పు లడఖ్‌లో సరిహద్దు ఉద్రిక్తతల తరువాత, దెబ్బతిన్న భారతదేశం–చైనా సంబంధాలలో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. రెండు రోజుల జపాన్ పర్యటన తర్వాత ప్రధాని మోదీ ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు చైనా నగరమైన టియాంజిన్‌లో పర్యటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చైనాకు ఇది తొలి పర్యటన అవుతుంది. ప్రాంతీయ, ప్రపంచ గతిశీలత అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఈ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారతదేశం అమెరికా నుండి వాణిజ్య ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధాని మోదీ పర్యటన జరుగుతోంది. రష్యా చమురు భారత్ కొనుగోలును కొనసాగిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అమెరికా భారత దిగుమతులపై భారీ సుంకాలను విధించింది.



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖ్యంగా అనేక భారతీయ వస్తువులపై సుంకాలను రెట్టింపు చేసి, వాటిని 50 శాతానికి పెంచారు.ఈ సవాళ్ల మధ్య, భారతదేశం వివిధ దేశాలతో కొత్త ఒప్పందాలను అనుసరించడం ద్వారా తన వాణిజ్య సంబంధాలను వైవిధ్యపరచడానికి చురుకుగా కృషి చేస్తోంది. ఎస్‌సీఓ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం ఈ ప్రాంతంలో భారతదేశం దౌత్యపరమైన చేరిక, ఆర్థిక వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలదని భావిస్తున్నారు న్యూఢిల్లీలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సమావేశం గురించి వివరాలను పంచుకుంటూ, భారతదేశం–చైనా రెండూ తమ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి స్థిరమైన పురోగతి సాధిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. "విదేశాంగ మంత్రి వాంగ్ యిని కలవడం ఆనందంగా ఉంది. గత సంవత్సరం కజాన్‌లో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం నుండి, భారతదేశం–చైనా సంబంధాలు ఒకరి ఆసక్తులు, సున్నితత్వాలను గౌరవించడం ద్వారా స్థిరమైన పురోగతిని సాధించాయి. ఎస్‌సీఓ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా టియాంజిన్‌లో మా తదుపరి సమావేశం కోసం నేను ఎదురు చూస్తున్నాను. భారత్–చైనా మధ్య స్థిరమైన, ఊహించదగిన, నిర్మాణాత్మక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు గణనీయంగా దోహదపడతాయి, "అని ఆయన సోషల్ మీడియా వేదికలో పోస్ట్ చేశారు.

# ధర్మస్థల హత్యలు అబద్ధమే

**బెంగళూరు :** పుణ్యక్షేత్రం ధర్మస్థలలో సామూహిక అత్యాచారాలు, హత్యలు జరిగాయంటూ సంచలన ఆరోపణలు చేసిన ఫిర్యాదుదారుడిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అదుపులోకి తీసుకుంది. ఇప్పటివరకూ ఈ కేసులో బాధితుల పక్షాన మాట్లాడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అతడి ఆరోపణలన్నీ కల్పితమని, అవాస్తవమని తేలడంతో ఈ చర్య తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు.గత కొంతకాలంగా, తన ముఖం బయటపడకుండా ముసుగు ధరించి ఒక వ్యక్తి ధర్మస్థలలో ఘోరాలు జరిగాయంటూ ఆరోపణలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అతడిని విచారణకు పిలిచింది. గంటల తరబడి సాగిన విచారణలో అతడు చెప్పిన విషయాలకు, వాస్తవాలకు పొంతన లేదని అధికారులు గుర్తించారు.తాను చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించలేకపోవడంతో పాటు, చెప్పినవన్నీ కట్టుకథలని విచారణలో తేలింది. రెండు దశాబ్దాల కాలంలో ధర్మస్థల వ్యాప్తంగా బహుళ హత్యలు, అత్యాచారాలు మరియు ఖననాలు జరిగాయనే ఆరోపణలను ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయ ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడే తోసిపుచ్చారు. ఆయన ఎస్ఐటి దర్యాప్తును కూడా స్వాగతించారు. చెప్పినట్టుగానే పదహారు ప్రదేశాలకు తీసుకెళ్ళి తవ్వకాలు కూడా జరిపించారు. భీమా తీసుకెళ్ళిన ప్రతీ చోటా ప్రత్యేక దర్యాప్తు బృందం చీఫ్ ప్రణబ్ మొహంతి నేతృత్వంలోని అధికారులు తనిఖీలు చేశారు. అయితే ఒక్క చోట తప్ప మరెక్కడా మృతదేహాలు దొరకలేదు. దాంతో పాటూ ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. భీమా దెబ్బకే సిట్ అధికారులకు తల తిరిగింది. ఇప్పుడు అతనికి తోడు.. ధర్మస్థల అంశం తెరపైకి వచ్చిన తర్వాత తన కుమార్తె మిస్ అయిందంటూ వచ్చిన సుజాత కూడా ఇప్పుడు మాట మార్చింది.సుజాతా భట్ అనే మహిళ ఇటీవల దక్షిణ కన్నడ పోలీసులను ఆశ్రయించారు. 2003లో తన కుమార్తె అనన్య భట్ స్నేహితులతో కలిసి ధర్మస్థలకు వచ్చి కనిపించకుండా



పోయిందని ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టిన తరుణంలోనే, శుక్రవారం(ఆగస్టు 22) ఆమె తాను చెప్పిందంతా కట్టుకథేనని చెప్పింది. ఈ కట్టుకథ చెప్పడానికి గల కారణాన్ని కూడా సుజాత వివరించారు. "అనన్య భట్ పేరుతో తనకు కుమార్తె లేదు. ఆ ఫొటోలు కూడా సృష్టించినవే. ఈ కేసుతో సంబంధం ఉన్న ఇద్దరు ప్రముఖులు తనతో ఈ అబద్ధం చెప్పించారు" అని ఆమె వెల్లడించారు.ధర్మస్థలలో వందల మృతదేహాలను పూడ్చిపెట్టానని గతంలో భీమా అనే పారిశుద్ధ్య కార్మికుడు ఆరోపించాడు. ఇప్పటి వరకూ తానే ప్రత్యక్ష సాక్షి అంటూ వచ్చిన భీమా మాట మార్చారు. తనకు ఒకరు పుర్రె ఇచ్చి సిట్ అధికారులకు ఇవ్వమన్నారని, న్యాయస్థానంలో పిటిషన్ కూడా వారే వేయించారని చెప్పడంతో ఈ కేసు దర్యాప్తు అధికారులకు సవాలుగా మారింది. ఇప్పుడు సుజాతా భట్ యూటర్న్‌తో ఈ వ్యవహారం మరింత ఉత్కంఠ రేపుతోంది.దీంతో, తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారన్న కారణంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్టు సిట్ అధికారులు తెలిపారు. ఈ అరెస్ట్‌తో ధర్మస్థల కేసు అనూహ్య మలుపు తీసుకుంది.

## 2035 నాటికి భారత్‌కు సొంత అంతరిక్ష కేంద్రం



**న్యూఢిల్లీ:** భారతదేశం అంతరిక్ష రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్నదని, 2035 నాటికి భారతదేశానికి సొంత అంతరిక్ష కేంద్రం, భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటవుతుందని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ పేర్కొన్నారు. ఆగస్ట్ 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నారాయణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 2040 నాటికి భారతదేశ అంతరిక్ష కార్యక్రమం ప్రపంచంలోని ఇతర అంతరిక్ష కార్యక్రమాలకు సమానంగా ఉంటుందని నారాయణన్ అన్నారు. ప్రధాని మోదీ అందించిన దిశ, దార్శనికతల ఆధారంగా చంద్రయాన్–4 మిషన్ మనకు సాకారమయ్యింది. వీనస్ ఆర్బిటర్ మిషన్‌కు కూడా చేరువయ్యాం. 2035 నాటికి మనకు అంతరిక్ష కేంద్రం ఏర్పాటు కానుంది. ప్రధాని నెక్ట్స్ జనరేషన్ లాంచర్ కు ఆమోదం తెలిపారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ పేర్కొన్నారు.

## భారత్ కీలక నిర్ణయం..

## ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేత



**న్యూఢిల్లీ:** భారత్ కీలక నిర్ణయం తీసుకున్నది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేయనున్నది. ఈ మేరకు తపాలా శాఖ శనివారం ప్రకటించింది. అమెరికా సుంకాలకు సంబంధించిన మార్పులు ఈ నెల చివరి నుంచి అమలులోకి రానున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 25 నుంచి ఆ దేశానికి పోస్టల్ కన్సైన్‌మెంట్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ శనివారం వెల్లడించింది. కాగా, అమెరికా విధించిన టారిఫ్ డ్యూటీ కలెక్షన్ ప్రక్రియపై ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ఆగస్ట్ 25 తర్వాత అమెరికాకు పోస్టల్ పార్శిల్స్‌ను తీసుకెళ్లబోమని పలు విమానయాన సంస్థలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో దీనికి అనుగుణంగా ఆగస్ట్ 25 నుంచి వంద డాలర్ల వరకు విలువైన లేఖలు, పత్రాలు, బహుమతి వస్తువులు మినహా మిగతా అన్ని రకాల వస్తువుల బుకింగ్స్‌ను నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. మరోవైపు ఇప్పటికే పార్శిల్‌లను బుక్ చేసుకున్న, పంపలేని కస్టమర్లు రీఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని పోస్టల్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. 'కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి తపాలా శాఖ తీవ్రంగా చింతిస్తోంది, వీలైనంత త్వరగా అమెరికాకు పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ రైడ్స్..

## నోట్ల కట్టలు.. నగల గుట్టలు



కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్రను ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) శనివారం అరెస్ట్ చేసింది. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ రాకెట్ నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై గ్యాంగ్‌టక్‌లో ఆయన్ని అదుపులోకి తీసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. వీరేంద్ర పలు అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు నడుపుతున్నట్లు ఈడీ గుర్తించింది. ఆయన సోదరుడు కేసీ తిప్పేస్వామి దుబాయ్‌లో మూడు సంస్థలు ద్వారా గేమింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలింది. గ్యాంగ్‌టాక్‌లో కాసినో స్థలాన్ని లీజుకు తీసుకునే ప్రయత్నంలో ఉన్న సమయంలో వీరేంద్రను అరెస్ట్ చేశారు. ఈ బెట్టింగ్ రాకెట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు ఈడీ ప్రాథమికంగా గుర్తించింది. ఈ అరెస్టు క్రమంలో ముందుగా దేశవ్యాప్తంగా వీరేంద్రకు సంబంధించిన 30 ప్రాంతాల్లో ఈడీ ఏకకాలంలో దాడులు జరిపింది. 22, 23(శుక్ర, శని) తేదీల్లో సిక్కిం, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, గోవాతో సహా పలు రాష్ట్రాల్లో ఈ దాడులు జరిగాయి. గోవాలోని ఐదు ప్రముఖ కాసినోలపై కూడా దాడులు జరిగాయి. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడ్డాయి. ఈడీ సోదాల్లో గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. తనిఖీల్లో సుమారు రూ. 12 కోట్ల నగదు, రూ. 6 కోట్ల విలువైన గోల్డ్ ఆభరణాలు, 10 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన నగదులో దాదాపు కోటి రూపాయల విలువైన విదేశీ కరెన్సీని కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. నాలుగు ఖరీదైన వాహనాలను సీజ్ చేయడంతో పాటు వీరేంద్రకు చెందిన 17 బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. రెండు బ్యాంక్ లాకర్లను కూడా తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు ఈడీ పేర్కొంది.

## 'ఇప్పుడు రక్తం, క్రికెట్ కలిసి ప్రవహిస్తున్నాయా'..

## ప్రధాని మోదీకి సంజయ్ రౌత్ ఘాటు లేఖ

ఆసియా కప్ లో భాగంగా భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వడంపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడాలన్న నిర్ణయం దేశ ప్రజలకు బాధ కలిగించే అంశమని, ఇది అమానుష చర్య అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆయన ఒక లేఖ రాశారు. 'పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల రక్తం ఇంకా ఆరనేలేదు. వారి కుటుంబాల కన్నీళ్లు ఇంకిపోనేలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మానవత్వం లేని చర్య' అని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మన సైనికుల పరాక్రమాన్ని అవమానించడమే కాకుండా, కశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన శ్యామప్రసాద్ ముఖర్జీతో సహా ప్రతి అమరవీరుడిని అగౌరవపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు. ప్రధాన మంత్రి, హోంమంత్రిత్వ శాఖ అనుమతి లేకుండా క్రీడా మంత్రిత్వ శాఖ ఇంత పెద్ద నిర్ణయం తీసుకోలేదని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశభక్తి కలిగిన పౌరుల మనోభావాలనే తాను ఈ లేఖలో వ్యక్తపరుస్తున్నానని తెలిపారు. భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతున్నాయని, ఒకవేళ మహారాష్ట్రలో జరిగి ఉంటే బాలాసాహెబ్ ఠాక్రే శివసేన వాటిని అడ్డుకుని ఉండేదని అన్నారు. కేంద్రం హిందుత్వం, దేశభక్తి కంటే పాకిస్థాన్‌తో క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తూ దేశ ప్రజల మనోభావాలను కాలరాస్తున్నదని మండిపడ్డారు. కేంద్రం నిర్ణయాన్ని శివసేన (యూబీటీ) తీవ్రంగా ఖండిస్తోందని రౌత్ స్పష్టం చేశారు.



# రిలీజ్ డేట్ ఫిక్స్.. 'బ్యూటీ' టీజర్ విడుదల

మంచి యూత్ ఫుల్ లవ్ స్టోరీకి, ఫాదర్ ఎమోషన్, మిడిల్ క్లాస్ టచ్ ఇస్తూ తీసిన సినిమా 'బ్యూటీ'. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించారు. జె.ఎస్.ఎస్.వర్ధన్.. మాటలు, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కుమార్ బన్సాల్ నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు వచ్చాయి. తాజాగా ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. 'కూతురు అడిగింది కొనిచ్చేప్పుడు వచ్చే కిక్కు ఓ మధ్య తరగతి తండ్రికే తెలుస్తుంది.. తన కోసం కొంచెం కష్టపడాలి.. పడతాను' అనే ఎమోషనల్ డైలాగ్ ఈ మూవీ కథ ఏంటో చెప్పకనే చెప్పేస్తుంది. టీజర్‌లో విజయ్ బుల్గానిన్ సంగీతం అలరిస్తోంది. ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం తదితర చిత్రాలతో ఆకట్టుకున్న అంకిత్.. 'బ్యూటీ' చిత్రంతో ఇప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. సెప్టెంబర్ 19న ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్ 'త్రిశెంకినీ'



ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్.బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా త్రిశెంకినీ. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ "మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా"అని అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఓ సరికొత్త మూవీ చేశామని తెలిపారు. నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ "ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్రతో పాటు చిత్ర బృందం పాల్గొంది.








# స్టార్ హీరోయిన్ కూతురు ఎంట్రీ.. ఘట్టమనేని జయకృష్ణతో ఫస్ట్ సినిమా!

ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరోను లాంచ్ చేసేందుకు అంతా సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మహేశ్ బాబు పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటుతున్నారు. త్వరలో ఆయన సోదరుడు రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ చిత్ర పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చేందుకు రెడీగా ఉన్నాడు. మహేశ్ కి అన్నయ్య అయిన రమేశ్ బాబు కూడా హీరోగా పలు చిత్రాలు చేశారు గానీ పెద్దగా నిలదొక్కుకోలేకపోయారు. తర్వాత వ్యాపారాలు చూసుకున్నారు. కొన్నేళ్ల క్రితం అనారోగ్య సమస్యలతో ఆయన చనిపోయారు. బాబాయ్‌గా జయకృష్ణను ఇండస్ట్రీకి పరిచయం చేసే బాధ్యతను మహేశ్ తీసుకున్నారు. ఘట్టమనేని వారసుడు జయకృష్ణకు జోడీగా బాలీవుడ్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రషా టాండానీ టాలీవుడ్‌కు పరిచయం కానుందని వార్తలు వస్తున్నాయి. ఆమె ఇప్పటికే బాలీవుడ్‌లో ఆజాద్ అనే సినిమాలో నటించింది. – రషా తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ పొందింది. సోషల్‌మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంటుంది. ఇప్పుడు వీరద్దరూ కలిసి సినిమా చేస్తున్నట్లు వార్తలు రావడంతో నెట్టింట వైరల్ అవుతుంది. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' సినిమాల ఫేమ్ దర్శకుడు అజయ్ భూపతిని దర్శకుడిగా తీసుకున్నారని సమాచారం. ఎమోషనల్ లవ్ స్టోరీతో జయకృష్ణను చిత్రపరిశ్రమకు పరిచయం చేయాలనే ఆలోచనతో అజయ్ భూపతి ఉన్నారని టాక్. మహేశ్ బాబుని లాంచ్ చేసిన నిర్మాత అశ్వనీదత్.. జయకృష్ణని కూడా ఒక నిర్మాతగా పరిచయం చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్. ప్రస్తుతం అంతా ఫిక్స్ అయినప్పటికీ, త్వరలో ఈ విషయమై క్లారిటీ ఇస్తారు. ఇకపోతే మహేశ్.. రాజమౌళి సినిమా బిజీలో ఉన్నారు. ప్రస్తుతం షూటింగ్ కి విరామం ప్రకటించడంతో జయకృష్ణ లాంచింగ్ పనులు చూస్తున్నారట.

# భలే ఇరకాటం వచ్చిందోయ్



సెప్టెంబర్ 5 విడుదల కావాల్సిన మిరాయ్ వాయిదా పడటం ఖాయమేనని విశ్వసనీయ సమాచారం. ఇప్పటిదాకా ప్రమోషన్లు పూర్తి స్థాయిలో మొదలు పెట్టకపోవడం, ఫెడరేషన్ సమ్మె వల్ల బ్యాలన్స్ ఉన్న ముఖ్యమైన పనులు ఆగిపోవడం ఫైనల్ కట్ ని ఆలస్యం చేస్తున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికిప్పుడు అవన్నీ పూర్తి చేసుకుని పది రోజుల్లో సిద్ధం చేయడం జరగని పనని భావించడంతో వాయిదా వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది. ఇది చూచాయగా తెలిసిన మరుక్షణం సోషల్ మీడియా స్టార్ మౌళి హీరోగా రూపొందిన లిటిల్ హార్ట్స్ సెప్టెంబర్ 5 వచ్చేందుకు రెడీ అవుతోందట. అనౌన్స్ మెంట్ ఏ నిమిషమైనా రావొచ్చు. ఇప్పుడు మిరాయ్ చేతిలో ఉన్నది సెప్టెంబర్ 12 ఒకటే. అక్కడేమో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కిష్కిందపురి ఉంది. దానితో కాంపిటేషన్ గురించి టెన్షన్ అక్కర్లేదు కానీ ముందైతే నిర్ణయం తీసుకుంటే వాళ్ళు వెనక్కు తగ్గడమో లేదా బయ్యర్లు థియేటర్ల సర్దుబాటు గురించి మాట్లాడుకోవడమో చేయొచ్చు. మాస్ జాతర ఎలాగూ వచ్చే సూచనలు లేవు కాబట్టి ఆ డేట్ సేఫ్ అవుతుంది. సెప్టెంబర్ 25 ఓజి ఉంటుంది. దానితో ఢీ కొట్టడం ఎంత మాత్రం సేఫ్ కాదు. అసలు మిరాయ్ నిర్మాత టిజి విశ్వ ప్రసాదే దానికి ఒప్పుకోరు. లేదంటే అక్టోబర్ కు వెళ్లడం తప్ప మిరాయ్ కు మరో ఆప్షన్ ఉండదు. ఇదో పెద్ద సస్పెన్స్ గా మారిపోయింది. హనుమాన్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని చేసిన సినిమా కావడంతో తేజ సజ్జకు మిరాయ్ సోలో రిలీజ్ చాలా కీలకం. హనుమాన్ టైంలో సంక్రాంతి సీజన్ కాబట్టి మహేష్ బాబు, నాగార్జున, వెంకటేష్ ను తట్టుకుని కంటెంట్ బలంతో గెలిచాడు. ప్రతిసారి పరిస్థితులు అంత సానుకూలంగా ఉండవు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.